

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 4-6-2025 పేజీలు: 21


# కొండలను మింగేస్తున్న ఘనులు



- విశాఖ ఏజెన్సీలో కనుమరుగవుతున్న కొండలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**మన్యంలో కొండలు మాయమౌతున్నాయి. ఇప్పటివరకు 'భూ'బకాసురులను చూశాం.. కానీ అంతకుమించి కొండలుమింగే బకాసురులు మన్యంలో పాగావేశారు. ప్రకృతి ప్రసాదించిన సహజసిద్ధమైన కొండలను వారు అమాంతం మింగేస్తున్నారు.. వీరి ఆకలికి మొన్నటివరకు కనువిందుచేసిన పచ్చని కొండలు కనుమరుగైపోయాయి. అదేదారిలో మరికొన్ని కరిగిపోతున్నాయి. అక్రమార్కులకు చెక్ చెప్పాల్సిన అదికారులు పట్టించుకోకపోవడంతో ఒక్కొకొండ కనుమరుగైపోతోంది. విశాఖ ఏజెన్సీలో నిబంధనలకు విరుద్ధంగా కొల్లగొడుతున్న కొండలపై 'మేజర్ న్యూస్' ప్రత్యేక కథనం.**

**పాడేరు, మేజర్ న్యూస్:** విశాఖ మన్యం పేరు చెప్పగానే అందరికీ ప్రకృతి అందాలు గుర్తుకువస్తాయి. సహజసిద్ధమైన కొండలు, గృహలు, జలపాతాలు ఇక్కడ కొలువుదీరి ఉన్నాయి. వీటిని కనులారా వీక్షించడానికి నిత్యం పర్యాటకులు వస్తుంటారు. అందుకే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పర్యాటక కేంద్రంగా అరకు ఏజెన్సీ విరాజిల్లుతోంది. అటువంటి అరకు ప్రకృతి అందాలకు కొంతమంది అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. వారి స్వార్థానికి అరకు పరిసర ప్రాంతాల్లోని సహజసిద్ధమైన కొండలు బలైపోతున్నాయి. ప్రస్తుతం విశాఖ ఏజెన్సీలో పలు కాంట్రాక్ట్ పనులు జరుగుతున్నాయి. జాతీయ రహదారితోపాటు పలు పనులతోపాటు పలు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులకు భారీగా మట్టి, రాయి అవసరమవుతుంది. దీంతో కొంతమంది అక్రమార్కుల కళ్ళు సహజ సిద్ధమైన కొండలపై పడ్డాయి. అరకు పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న కొండలను వీరు టార్గెట్ చేశారు. ఎటువంటి అనుమతులు (తరువాయి 2వ పేజీలో)

## "వెన్నుపోటు దినం" విజయవంతం చేయండి: ధర్మాన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, జూన్ 3 , మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటలో నిర్వహిస్తున్న "వెన్నుపోటు దినం" ర్యాలీ నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొనాలని వైయస్ఆర్సీపీ యువ నాయకులు డాక్టర్ ధర్మాల కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట పట్టణం లో ఉదయం 9.00 గంటలకు అంబేద్కర్ జంక్షన్(లక్ష్మీ టాకీస్) వద్ద ప్రారంభమై, వైయస్సార్ జంక్షన్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు సాగే ఈ శాంతియుత నిరసన ర్యాలీలో కూటమి ప్రభుత్వ పాలన వల్ల దగాపడ్డ అన్ని వర్గాల ప్రజలు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు పాల్గొని వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కోడి వ్యర్థాలపై బాగోతం

# బట్టబయలు..!




తేది: 3-6-2025 మంగళవారం 'సూర్య' పత్రికలో ప్రచురితమైన 'కోట్లు కురిపిస్తున్న కోడి వ్యర్థాలు' న్యూస్

- సూర్య కథనాలపై స్పందించిన ప్రభుత్వం
- కోడి వ్యర్థల అవినీతిపై జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ సీరియస్
- గత టెండర్ల రద్దుకు ఆదేశాలు జారీ?
- దీని వెనక నేతలకు ప్రభుత్వ నిర్ణయంతో వణుకు
- సమగ్ర దర్యాప్తు కు ఆదేశం..!

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)


సూర్య www.suryaa.com ఎఫెక్ట్

కోడి వ్యర్థాలపై సూర్య దిన పత్రికలో వచ్చిన కథనానికి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ తీవ్రంగా స్పందించారు. కోడి వ్యర్థాల అవినీతిపై ఎప్పటికప్పుడు మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి, అలాగే సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదులు (తరువాయి 2వ పేజీలో)

## పేదల బియ్యాన్ని బుక్కేస్తున్న

# మాఫియాలు..!

- టన్నుల కొలది పిడిఎస్ రైస్ అక్రమ రవాణా!
- చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు
- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం
- విశాఖ లో నడిబొడ్డున పెరిగిన పిడిఎస్ రైస్ మాఫియా ఆగడాలు
- డీలర్ల నుంచి టన్నుల కొద్ది బియ్యం మాయం
- పేదల కడుపు కొడుతున్న వైనం అధికారులకు నెలవారి మామూళ్లు
- ఫిర్యాదులు వచ్చినా తూతూ మంత్రంగా చర్యలు
- శివారు ప్రాంతాల రైస్ మిల్లర్లోనే మాఫీయా గ్యాంగ్‌ల తిష్ట




(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వం మారినా అక్రమార్జనకు అలవాటుపడిన అధికారుల తీరు మారలేదు. దీంతో అక్రమార్కులు (తరువాయి 7వ పేజీలో)

# ఉర్సా భూములపై లోకేష్ సవాల్

## స్వీకరించిన మాజీ మంత్రి అమర్‌నాథ్



2వ పేజీలో



## ప్రపంచ స్థాయిలో విశాఖ అభివృద్ధి: ఎంపీ శ్రీభరత్



**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో వైల్డ్ లైఫ్ సాంక్చురీ అభివృద్ధి కోసం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు విశాఖ ఎంపీ శ్రీభరత్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సింగపూరుకు చెందిన మాండ్కె వైల్డ్ లైఫ్ ప్రతినిధులతో వి ఎం ఆర్ డి ఏ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ముందుగా మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించేవిధంగా ఇటీవల ఏర్పాటుచేసిన జిప్ లైనర్, స్కై సైక్లింగ్ గురించి వివరిస్తూ త్వరలోనే గ్లాస్ బ్రిడ్జి కూడా అందుబాటులోకి రానున్నదని, అదేవిధంగా రోప్ వేను మరింత ఆధునీకరణ చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. తదుపరి జూ పార్క్ క్యూరేటర్ మంగమ్మ జూ అభివృద్ధిపై వివరించారు. జూ పార్క్ ను మరింత సౌకర్యంగా, స్పెషల్ అట్రాక్షన్‌గా రూపకల్పన చేస్తామన్నారు. పర్యాటక ఆకర్షణగా విశాఖ జూను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్, మాండ్కె వైల్డ్ లైఫ్ ప్రతినిధులు మైక్ బార్కే, జజురీ, లి మార్క్ క్రిమెడ్స్, ఆకర్షణల అభివృద్ధి (మార్క్ క్రిమెడ్స్ – వైస్ ప్రెసిడెంట్) లి సుభాష్ చంద్రన్ , జూలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గోవా సీఎంను కలిసిన గంటా



**విశాఖపట్నం, జూన్ 3 (మేజర్ న్యూస్):**బీచ్ టూరిజం అధ్యయనం కోసం గోవా వెళ్లిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్, టూరిజం శాఖ మంత్రి రోహన్ ఖవుంటే లతో సోమవారం సమావేశమయ్యారు. టూరిస్టుల స్వర్గధామంగా భావించే గోవాలో విజయవంతంగా నడుస్తున్న పర్యాటక ప్రాజెక్టులను గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా బీచ్ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు.. ఆ రంగంలో వస్తున్న కొత్త కొత్త ప్రాజెక్టులు.. తదితర అంశాల గురించి చర్చించారు. సువిశాలమైన బీచ్ ఉన్న విశాఖ, భీమిలిలలో ఆయా ప్రాజెక్టుల అమలు అవకాశాలు వివరించారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని, టూరిజానికి పరిశ్రమ హోదా ఇవ్వడం ద్వారా అనేక రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని గోవా సీఎం పేర్కొన్నారు.

# ఉర్సా భూములపై లోకేష్ సవాల్

## స్వీకరించిన మాజీ మంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్:** ఉర్సా భూముల వ్యవహారం చినికి చినికి గాలివానగా మారుతోంది. అమర్నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ భూముల కేటాయింపు విషయంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపరచడమే కాకుండా, ఈ భూముల వ్యవహారంలో మంత్రి లోకేష్ అనేక ప్రశ్నలు సంధిస్తూ అమర్ కు సవాల్ విసిరారు. దీనిపై అమర్నాథ్ స్పందిస్తూ ఈ భూముల కేటాయింపు తదితర అంశాలపై లోకేష్ కు పలు ప్రశ్నలు సంధిస్తూ, ఆయనకు ప్రతి సవాల్ విసిరారు. తన సవాలును కూడా లోకేష్ స్వీకరించాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉర్సా కంపెనీకి విశాఖపట్నం ఐటీ హిల్‌లో ఎకరం కోటి రూపాయలకు మూడున్నర ఎకరాలు, కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున కేటాయించారు అంటూ మంత్రి లోకేష్ ఆరోపించారు. దీనిపై అమర్నాథ్ స్పందిస్తూ ఈ భూముల కేటాయింపునకు సంబంధించిన జీఓ విడుదల కాకుండా మీరు ఎలా మాట్లాడుతారు?అంటూ అమర్నాథ్ లోకేష్ ను ప్రశ్నించారు. కుంభకోణం బయటపడ్డ దాదాపు 50 రోజులు దాటిన తర్వాత ఇప్పుడు ప్రకటన చేయడం ఏంటి? దీనివెనుక నడిచిన తతంగం ఏంటి? అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఉర్సాకు కేటాయించిన భూమి రేటు విషయమై యాభైరోజులుగా గప్‌చుప్‌గా వ్యవహరించిన లోకేష్ ఇవాళ అకస్మాత్తుగా వారి బినామీ కంపెనీ గత ఏప్రిల్ 21నాడు విడుదల చేసిన ప్రకటన ఆధారంగా మాట్లాడుతున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో మీరు మూసేయాల్సిన ఫైల్స్ మూసేశారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఫైళ్లు చించేసినా, తగలబెట్టినా స్కిల్ స్కాం తరహాలో ఈ వ్యవహారం బయటకు వస్తుందని అమర్నాథ్ చెప్పారు. 2024 అక్టోబర్ 25న లోకేష్ అమెరికాకు వెళ్లారు. 2024 సెప్టెంబర్ 27న అమెరికాలో యు.ఆర్.ఎస్.ఏ రిజిస్టర్ అయ్యింది. 2025 ఫిబ్రవరి 12న హైదరాబాద్‌లో ఈ కంపెనీ ప్రారంభం అయ్యింది. ఈ పరిణామాల వెనుక అసలు అర్థం ఏంటి? అని అమర్నాథ్ ప్రశ్నించారు. 2025 ఏప్రిల్ 10న చంద్రబాబు అధ్యక్షతన ఎస్.ఐ.పి.బి సమావేశమై గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం, ఆతర్వాత ఏప్రిల్ 15న కేబినెట్లో ఓకే అని వెంటవెంటనే జరిగిపోయాయి. అంటే ఈ విషయంలో మీ అనిత ప్రేమను గమనించకుండా ఎవరూ ఉండరని అమర్నాథ్ అన్నారు.రూ. 5,728 కోట్ల పెట్టుబడి పెడతామని ముందుకొచ్చిన ఈ కంపెనీ కేవలం 10 లక్షల రూపాయల ఆథరైజ్డ్ క్యాపిటల్‌ను, లక్ష రూపాయిల పెయిడప్‌క్యాపిటల్‌ను మాత్రమే కలిగి ఉండడం వెనుక అర్థం ఏంటి? అలాంటి కంపెనీకి రూ.3వేల కోట్ల భూములు అప్పనంగా ఇవ్వడం ఏంటి? అని మాజీ మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు.ఉర్సా చేసిన ప్రాజెక్టులు ఏంటి? ఆ కంపెనీ సృష్టించిన టెక్నాలజీ ఏంటి? మీరైనా చెప్పగలరా లోకేష్? ఈ 5వేల కోట్ల కంపెనీ హైదరాబాద్‌లోని ఒక మిడిల్ క్లాస్ అపార్ట్‌మెంట్లో ఉంది. ఒక కుటుంబం ఎంత కరెంటు బిల్లు కడుతుందో ,ఈ కంపెనీ అంతే కడుతోంది. ఇలాంటి కంపెనీకి రూ.3వేల కోట్ల విలువైన భూములను అప్పగించడాన్ని ఏ రకంగా సమర్థిస్తారు?ఉర్సాకు ఎకరా రూ.50 కోట్లు విలువ చేసే 60 ఎకరాల భూమిని అప్పనంగా ఇస్తున్నారు. మరి ఎవరికైనా ఇలాగే ఇస్తారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఉర్సా కంపెనీకి చెందిన సతీష్ అబ్బూరి 21 సెంచరీ ద్వారా ఎంతోమందిని మోసం చేశారని, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కూడా ఇందులో పాలుపంచుకున్నాడని విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని చేసిన ఆరోపణలపై మీరెందుకు దర్యాప్తు చేయలేదు? అని ఆయన నిలదీశారు. కేశినేని చిన్ని ద్వారా సతీష్ అబ్బూరితో ఈకంపెనీని సృష్టించి, దాని ద్వారా విశాఖలో విలువైన 60 ఎకరాలు కొట్టేశారన్న ఆరోపణలపై మీరెందుకు మౌనం వహిస్తున్నారు? ఈ కంపెనీ వ్యవహారానికి సంబంధించి మొత్తం ఫైళ్లను బయటపెట్టండి. అంతేకాదు ఒక సిట్టింగ్ జడ్జితో విచారణకు మీరు సిద్ధమేనా? అని అమర్నాథ్ సవాల్ విసిరారు.

(మొదటి పేజీ తరువాయి)

## కొండలను మింగేస్తున్న ఘనులు



లేకుండా కొండలను కొల్లగొట్టడం ప్రారంభించారు. అరకు నుంచి పాడేరు వెళ్ళే ప్రధాన రహదారిలో ఈ దందా ఎక్కువగా సాగుతోంది. ఈప్రాంతంలో ఇప్పటికే పలు కొండలను అక్రమార్కులు ఆక్రమించుకున్నారు. జేసీబీలతో కొండ నుంచి మట్టిని దొలచి లారీల్లో అవసరమైన చోటుకు తరలిస్తున్నారు. అలాగే ఇతర ప్రాంతాల వారికి మట్టిని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజు వందలాదిగా లారీలు తరలిపోతున్నాయి. వాస్తవానికి మట్టికి కూడా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. అయితే మట్టిని మైదాన ప్రాంతాల నుంచి తీసుకురావల్సి ఉంది. మైదాన ప్రాంతాల నుంచి అవసరమైన మట్టిని తీసుకురావడానికి బారీగానే ఖర్చు అవుతుంది. దీంతో కాంట్రాక్టర్లు అధికారులకు చేతులు తడిపితే సరిపోతుందని అనుకున్నారు.. అనుకున్నదే తడవుగా ఆచరణలో పెట్టారు. కోట్లాది రూపాయల సొమ్మును మిగుల్చుకోడానికి అడ్డగోలు తవ్వకాలకు తెరతీసారు.

ఈ అక్రమ మట్టి తరలింపు వ్యవహారంలో ఒక బడా సంస్థ రంగంలోకి దిగింది. సదరు సంస్థకు చెందిన జేసీబీలు, లారీలు నిత్యం ఏజెన్సీలో పనిచేస్తున్నాయి. ప్రతిరోజు భారీ సంఖ్యలో లారీల మట్టిని యథేశ్చగా తరలిస్తున్నారు. ప్రధాన రహదారిలో ఇదంతా జరుగుతున్నప్పటికీ అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. భారీగా తరలిపోతున్న కొండ మట్టి వ్యవహారంలో పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయన్న ప్రచారం జరుగుతోంది. అందువల్లనే అధికారులు అటువైపు కన్నెత్తికూడా చూడటంలేదని తెలుస్తోంది.. పట్టపగలు, నిర్భయంగా కొండలు దొలిచి మట్టితీస్తుంటే అధికారులు ఇందుకు బాద్యులైన వారిపై కేసులు నమోదు చేయాలి. వాహనాలను సీజ్ చేయాలి. కానీ ఇక్కడ ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకుపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మైనింగ్ శాఖ అధికారులు అసలు పట్టించుకోవడంలేదు. ఏజెన్సీలోని ఒక మండల తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో కొండలను దొలి చేస్తున్నా సదరు ఎమ్మార్వో ఎందుకు పట్టించుకోవడం లేదు? జాతీయ రహదారి పక్కనే కొండలు కొల్లగొడుతున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ కూడా చూసిచూడనట్టు వ్యవహరించడం గమనార్హం.

## కోడి వ్యర్థాలపై బాగోతం బట్టబయలు..!

వెళుతున్నాయి. కానీ ఏ ఒక్క అధికారి కూడా ఫిర్యాదులపై స్పందించిన దాఖలాల లేవు. సూర్య దినపత్రిక కథనాలు పై మాత్రం జిల్లా కలెక్టర్ స్పందించి తదుపరి చర్యలకు ఉపక్రమించారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న కోడి వ్యర్థాల మాఫియా నిజస్వరూపాన్ని సూర్య దినపత్రిక పట్టబయలు చేసింది. కోడి వ్యర్థాలను సేకరించి పారవేసేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అనధికారికంగా వ్యర్థాలను సేకరించి చేపల చెరువులకు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అనధికారిక సేకరణ, రవాణా, నిల్వ కోసం పట్టుబడిన వాహనాలను సీజ్ చేస్తున్నారు. కోడి వ్యర్థాల సేకరణ, రవాణా కోసం అనుమతులు పొందిన సంస్థలను మాత్రమే ఉపయోగించాలి. డంపింగ్ యార్డులకు తరలించడం, వ్యర్థాలను చేపల చెరువులకు తరలించకుండా, జీవీఎంసీ ద్వారా నిర్దేశించబడిన డంపింగ్ యార్డులకు మాత్రమే తరలించాలిసి ఉంది. వ్యర్థాలను డంపింగ్ యార్డులలో పారవేసే ముందు, అవసరమైతే వాటిని ప్రాసెస్ చేయాలి. కోడి వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, ఇందులో వాహనాలను సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం వంటివి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోడి వ్యర్థాలను చేపల చెరువులకు తరలించడాన్ని నిషేధిస్తూ జీవోలు జారీ చేసింది. జీవీఎంసీ ద్వారా కోడి వ్యర్థాల నిర్వహణ కోసం నిర్దేశించబడిన నిబంధనలను పాటించాలి. అనధికారికంగా కోడి వ్యర్థాలను సేకరించడం లేదా తరలించడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయాలి. కోడి వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పాటించాలి, ఇతరులు కూడా పాటించేలా చూడాలి. నగరంలోని మాంసం దుకాణాల నుంచి అనధికారికంగా సేకరించి చేపల చెరువులకు తరలిస్తున్న కోడి వ్యర్థాల వాహనాలను జీవీఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పట్టుకొని పట్టుకుని సీజ్ చేస్తున్నారు. మధురవాడ, ఎన్‌ఏడీ, వేపగుంట, పెందుర్తి, నరవ, అనకాపల్లిలో కోళ్ల వ్యర్థాలు ఎక్కువగా తరలిస్తున్నారు నగరంలో ఉత్పత్తి అవుతున్న కోళ్ల వ్యర్థాలు చేపలకు ఆహారంగా తరలిస్తున్నారని, ఆ చేపలు తినడం వల్ల వివిధ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని పశు వైద్యాధికారులు చెబుతున్నారు.

# ఇద్దరు నేరస్తుల అరెస్టు..





**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో).**

ఓ వృద్ధురాలు మార్కెట్ కి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని బంగారం గొలుసు అపహరించి అక్కడినుంచి పరారయ్యారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సిపి డాక్టర్ శంఖ బ్రత బాగ్చీ ,క్రైమ్స్ డిసిపి కె.లతా మాధురి పర్యవేక్షణలో ఈస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజులు నాయుడు ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ ఇన్చార్జ్ క్రైమ్ ఎస్ఐ సల్మాన్ బేగ్ ఇతర సిబ్బంది బృందంగా ఏర్పడి సీసీ కెమెరాల ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తించారు. ఈనెల 1వ తేదీన రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో మార్కెట్ కి వెళ్లి తిరిగి వస్తూ ఎన్ జి జీవోస్ కాల్ మీలో గల తమ అపార్ట్మెంట్ కు వెళ్తున్న గుజ్జి వెంకటరమణ (54) తమ అపార్ట్మెంట్కు ఎదురుగా చేరుకోగానే ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీ మీద అక్కడికి వచ్చి ఆమె మెడలో వేసుకున్న సుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కుని అక్కడి నుంచే స్కూటీ మీద పరారయ్యారు. వెంటనే ఆమె 3 టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదుచేసి రంగంలోకి దిగిన పోలీసులు దాడి జోసన్(29) ఎంవిపి ఉషదయ జంక్షన్ ప్రాంతానికి చెందిన రాజు పల్లి షణ్ముఖరావు(35) లను పోలీసుల అరెస్టు చేశారు. నిందితులనుంచి సుమారు మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.




## జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

**-ఏపీ డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఈశ్వరరావు**



**అనకాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం అనకాపల్లి రోటరీ క్లబ్ లో నిర్వహించిన అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఎఫ్) సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఫెడరేషన్ నిత్యం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అలాగే అక్రిటేషన్ల విషయంలో చోటు చేసుకున్న పరిణామాలపై ప్రభుత్వానికి పలు సందర్భాలలో నివేదికలు అందజేసి అర్హులైన వారికి అక్రిడేషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాలలో రెండు చట్టాలు జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించినవి కాగా వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ లో కొనసాగుతున్న జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాటాలు చేయనున్నట్లు చెప్పారు. జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాలను సాధించుకునేందుకు సీనియర్ జర్నలిస్ట్ బి కొండలరావు నేతృత్వంలో హౌసింగ్ కమిటీని ఏర్పాటు చేశారు .అలాగే ఇటీవల జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన ఫెడరేషన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. తొలుత సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఈశ్వరరావును అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాను కప్పి మెమొంటోను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్, కార్యదర్శి ఖాదర్, ఏపీ బీజే జిల్లా అధ్యక్షుడు ఎస్ కే చాంద్ భాషా, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ శశికుమార్, కార్యదర్శి పొలిమేర నాగ శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి పెంటకోట సురేష్, కోశాధికారి మొల్లేటి గంగాధర్, ఫెడరేషన్ జిల్లా నాయకులు బి కొండలరావు, అజయ్, శేఖర్, కోరుబిల్లి గణేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## పిటీషన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 3, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ప్రాంగణంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పిటిషన్స్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు .ఈ సమావేశంలో లో పాల్గొన్న మాజీ మంత్రి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ సమావేశంలో వైద్య శాఖ స్పెషల్ సి ఎస్, సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఏరకాలమ్మ తల్లి పెద్ద పండుగ

**- అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు పోటెత్తిన భక్తులు**

**- కోలాహాలంగా మారిన రైవాడ గ్రామం**



**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ ఏరకాలమ్మ తల్లి అమ్మవారి పెద్ద పండగ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. 13 ఏళ్ల తర్వాత జరిగే ఈ పండగకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. జలాశయం దిగున ఉన్న అమ్మవారికి ఉదయం నుంచి ధూప దీప నైవేద్యాలతో భక్తులు తమ కోర్కెలు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది . అనంతరం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు, బంధువులు, రాజకీయ ప్రముఖులు తరలిరావడంతో రైవాడ గ్రామం కిక్కిరిసింది. మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు ఆహ్వానం మేరకు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, సత్యవతి దంపతులు ఊరేగింపు ఉత్సవంలో పాల్గొని అమ్మవారి ఘటం ఎత్తుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు: పండగ మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ ఎరకాలమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు.



అమ్మవారిని ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి రావు,గాదె శ్రీనివాసులు నాయుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మి నాయుడు, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకట రమణ, దొగ్గ దేముడు నాయుడు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, కొమర బాబురావు, బండారు రామారావు, వైసిపి నాయకులు బూరె బాబురావు, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మోదకొండమ్మ జాతరలో అనకాపల్లి ఎం.పీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం మాడుగుల మోదకొండమ్మ పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారి జాతరలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తో కలసి మంగళవారం ఆలయంలో ప్రత్యేక కుంకుమ అభిషేక కార్యక్రమం లో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు.మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ఆలయానికి వచ్చే భక్తులకు వడదెబ్బ తగలకుండా ఆలయం ముందు భాగంలో టెంట్లు మరియు భక్తులకు అవసరవయ్యే అనేక ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం భక్తులు ఇళ్లవద్ద పూజించిన ఘటాలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లిస్తున్న మహిళలకు,కూటమి నాయ కులకు అమ్మవారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## వృద్ధుల ఇళ్లకు రేషన్ సరుకులు అందజేసిన "పిక్కి గంగరాజు"



**నక్కపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో డీలర్ పిక్కి గంగరాజు పలువురు వృద్ధులు, వికలాంగులు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. ఈ ఎన్నాళ్ళకు మళ్ళీ మా ఇళ్లకు వచ్చి సరుకులు అందజేస్తున్నారు అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

# జిల్లాలో 32 శాతం రేషన్ పంపిణీ పూర్తి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 3, మేజర్‌న్యూస్:** చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ కార్యక్రమంలో ఇప్పటివరకు 33 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక 84వ వార్డు కోట్ని వీధిలో గల 15 వ నెంబర్ రేషన్ షాపు పరిధిలో రేషన్ పంపిణీ పై జిల్లా కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు.

రేషన్ షాపులో సరుకులు పంపిణీని తనిఖీ చేశారు. సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయాలని డీలర్ ను ఆదేశించారు. దివ్యాంగులు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, వృద్ధులకు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ గూర్చి అడిగి తెలుసుకున్నారు, వారందరికీ ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేయాలని, డిజిటల్ పేమెంట్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రేషన్ షాపు పరిధిలో గల కదలలేని స్థితిలో గల విరోటి నాగయ్యమ్మ, కోట నాగమ్మ లకు మరియు వృద్ధులైన చిత్త చంద్రమ్మ

, బొడ్డు మంగవేణి లకు వారి ఇంటికి వెళ్లి సరుకులు అందజేశారు. సరుకులు పంపిణీ వ్యవస్థపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ తిరిగి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1069 రేషన్ షాపులు ఉన్నాయని, వాటి ద్వారా ఐదు లక్షల ముప్పై వేల కార్డుదార్లకు సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 32 శాతం పంపిణీ పూర్తయిందని తెలియజేశారు. జిల్లాలో దివ్యాంగులు, కదలలేని స్థితిలో ఉన్నవారు, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు సుమారు 66 వేలు మంది ఉన్నారని, వారందరికీ రేషన్ డీలర్లు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేస్తారని తెలిపారు. వారికి కూడా 32 శాతం మందికి పంపిణీ పూర్తి



చేయడం జరిగిందని, రెండు రోజుల లోపల శత శాతం పంపిణీ పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి నెల 5వ తేదీ లోపల మధ్యాహ్నం 12 నుండి 4 గంటల సమయంలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు, వృద్ధులు జాబితా అందరి రేషన్ డీలర్ల వద్ద ఉందని వారికి ఇంటి దగ్గరే సరుకులు పంపిణీ జరుగుతుందని, కావున వారు ఇబ్బంది పడి రేషన్ షాపులకు రావద్దని తెలియజేశారు. రేషన్ సరుకులు పంపిణీలో సమస్యలు, ఇబ్బందులు ఉంటే ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా సరఫరా అధికారి కే ఎల్ ఎన్ మూర్తి, తాసిల్దార్ బి విజయ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ సరఫరాలో తూకం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు



**బాడంగి, జూన్ 3 (మేజర్ న్యూస్):** రేషన్ సరఫరా ప్రక్రియలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం, నిత్యవసర సరుకుల తూకంలో ఎలాంటి తేడా చోటుచేసుకున్నా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసిందని బాడంగి తహసిల్దార్ కె. సుధాకర్ అన్నారు మంగళవారం స్థానికంగా రెండు రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాడంగి మండలంలో మొత్తం 37 రేషన్ డిపోలు ఉన్నాయని, 14,539 రేషన్ కార్డుల ద్వారా సుమారు 41,282 మంది లబ్ధిదారులు ప్రభుత్వ నిత్యావసర సరుకులను పొందుతున్నారని వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ ఎంఎస్ 5 ప్రకారం, మండలంలోని 9 ఎం.డి.యూ వాహనాల సేవలను రద్దు చేయగా, వీటి స్థానంలో గ్రామాల స్థాయిలో ఉన్న రేషన్ డిపోల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ మార్పు జూన్ 1 నుండి అమలులోకి వచ్చిందని, లబ్ధిదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 1వ తేదీ నుండి 5వ తేదీ మధ్యలోనే రేషన్ అందజేయనున్నారు అని తెలిపారు సరుకుల పంపిణీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తామని, తూకంలో ఏవైనా లోపాలు గమనించినవేళ బాధ్యత వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు

## విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్‌ను సందర్శించిన ప్రసాదరావు



**కొత్తవలస, జూన్ 3, మేజర్ న్యూస్:** మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ ను ఎస్ఆర్‌కేవీఎం1 స్టేట్ అబ్జర్వర్ డా.యస్.ప్రసాద్ రావు మరియు విజయనగరం జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో వి ఆదినారాయణ మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ లో ఉన్న స్టూడెంట్ కిట్స వాటి నాణ్యత ను పరిశీలించారు. అనంతరం పాఠశాల వారీగా అన్ని కిట్స్ ను ప్యాకింగ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.ఇంకా కొన్ని ఐటమ్స రావాల్సి ఉండగా వాటి గురించి అక్కడ సిబ్బందిని అగడిగి తెల్సుకున్నారు. యూనిఫామ్స, సూస్,మీడియం బేగ్స రావల్సి ఉన్నాయని మండల టీమ్ ఆయనకు తెలియజేసారు.పాఠశాలలకు చేర్చిన కిట్ లను మెగాపేరెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి రోజున అందరికీ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 బి.శ్రీనివాసరావు మరియు మండల టీమ్ సీఆర్ఎంటీస్ నాగరాజు. అర్జునరావు. గణేష్..భవాని. గంగ అచ్యుతాంబ ,ఎమ్మార్సీలు రామారావు సుధాకర్. Staff,IERTS,PTIS తదితరులు పాల్గొన్నారు.

## కొండగుంపాం యువకునిపై పోక్సో కేసు నమోదు

**నెల్లిమర్ల, జూన్ 3, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన యువకునిపై మంగళవారం పోలీసులు పోక్సో కేసును నమోదు చేశారు. ఎస్ఐ బి గణేష్ వివరాల ప్రకారం.. కొండగుంపాం గ్రామానికి చెందిన కందివలస వాసు అదే గ్రామానికి చెందిన యువతని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. శారీరకంగా అనుభవించి పెళ్లికి నిరాకరించాడు. మోసపోయిన యువతి తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కందివలస వాసుపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

## మరణానంతరం పార్థివ శరీరం దానం



**నెల్లిమర్ల, జూన్ 3, మేజర్ న్యూస్:** మరణానంతరం కూడా తన భౌతిక శరీరం వైద్యరంగంలో విద్యార్థులకు పనికి రావాలని రిటైర్డు ఎంఇఓ ఈపు విజయ్ కుమార్ పార్థివ శరీరం దానం చేయడానికి అంగీకారం తెలిపారు. ఈమేరకు మిమ్స వైద్య కళాశాల ఎనాటమీ హెచ్ ఓడి పి అనిల్ కుమార్ కి విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యుల ఆమోదంతో మంగళవారం డిక్లరేషన్ ఇచ్చారు. మిమ్స హెచ్ ఆర్ ఆరిపాక శ్రీనివాసరావు ప్రేరణతో విజయ్ కుమార్ పార్థివ శరీరం దానం చేయడానికి ముందుకొచ్చారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మరణానంతరం కూడా మనం జీవించాలంటే అవయవాల దానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు.

## స్మశాన స్థలంలో ఉన్న షెడ్డు శిధిలావస్థలో ఉండడం వల్లే తొలగింపు



**పూసపాటిరేగ, జూన్ 3, మేజర్ న్యూస్:** కొవ్వాడలో ఉన్న స్మశాన వాటికకు వాస్తుకు విరుద్ధంగా ఉన్న షెడ్ను గ్రామ పంచాయితీ ప్రజల అనుమతితోనే తీర్మానం చేసి తొలగించడం జరిగిందని సర్పంచ్ కోట్ల రామనాయుడు అన్నారు. షర్టును తొలగించడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో రామనాయుడు గ్రామపంచాయతీ తీర్మాణ ప్రతులను విలేకరుల సమక్షంలో అందజేసి గతంలో షెడ్ నిర్మాణం వలన కలిగే అనర్ధాలను వివరించారు. స్మశాన వాటికను అన్ని సదుపాయాలతో కూడిన హంగులతో నిర్మించడం జరుగుతుందని, నీటి సదుపాయాలతో పాటు మౌలిక సదుపాయాలు నందనవనంగా తీర్చి దిద్దిన స్మశాన వాటికపై కొందరు కావాలని ఓర్వలేక ఇటువంటి ఆరోపణలు చేయడం సరికాదని, ఈ సందర్భంగా సర్పంచ్ కోట్ల రామనాయుడు తీవ్రంగా ఖండించారు. హెచ్ ఆర్ ఆరిపాక శ్రీనివాసరావు ప్రేరణతో విజయ్ కుమార్ పార్థివ శరీరం దానం చేయడానికి ముందుకొచ్చారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మరణానంతరం కూడా మనం జీవించాలంటే అవయవాల దానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు.




# లేఅవుట్ లోపాలను సరి చేయాల్సిందే

### తహసిల్దార్‌కు తేల్చి చెప్పిన రైతులు, నాయకులు



**పూసపాటిరేగ, జూన్ 3, మేజర్ న్యూస్:** రైతుల భూములకు హాని కలిగించి లేఅవుట్ నిర్మిస్తే రైతులంతా కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని చోడమగ్రహారం గ్రామానికి చెందిన రైతులు, నాయకులు రెవిన్యూ అధికారుల ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చోడమగ్రహారం హైవే పక్కన ప్రైవేట్ లే అవుట్ నిర్మాణాలు జరుగుతుండగా నిర్మాణాల్లో జరుగుతున్న లోపాలను తాసిల్దార్ గోవిందు కు రైతులు నాయకులు ఫిర్యాదు చేశారు ఫిర్యాదును దృష్టిలో ఉంచుకొని తాసిల్దార్ గోవింద రెవిన్యూ సిబ్బందితో కలిసి లేఅవుట్ ప్రదేశాన్ని రైతులు, నాయకులతో కలిసి సమక్షంలో మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా రైతులు, నాయకులు లేఅవుట్ లో జరుగుతున్న లోపాలను తాసిల్దార్ గోవిందుకు వివరించారు. లేఅవుట్ నిర్వాహకులు తప్పుడు మార్గంలో లేఅవుట్ నిర్మాణాలు జరుగుతున్నాయని హైవే కాలువకు పది మీటర్ల దూరంలో నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ జాతీయ రహదారిని ఆనుకొని నిర్మాణాలు చేపట్టడం భావ్యం కాదు అంటూ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎగువ చెరువు నుంచి కొండ వాగుల నుంచి ప్రవహించే వరద నీరు లేఅవుట్ మీదగా గతంలో నీటి ప్రవాహం ఉండేదని దాన్ని కాకుండా లేఅవుట్ నిర్వాహకులు నిర్మాణాలు చేపట్టడం సమంజసం కాదన్నారు. లేఅవుటు పక్క మార్గం ద్వారా వర్షపు నీరు హైవే మీదగా ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలంటూ డిమాండ్ వ్యక్తం చేశారు. నీటి వాగులను కప్పి లేఅవుట్ నిర్మాణాలు చేపట్టి ప్రహరీ గోడలను నిర్మిస్తే ఎంత మాత్రం సహించేది లేదని ఈ సందర్భంగా రైతులు తాసిల్దార్ ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. రైతులు విన్నవించిన సాంకేతిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ అధికారులతో పాటు హైవే అథారిటీ సిబ్బందిని దృష్టికి తీసుకువెళ్లి లేఅవుట్ వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా సరి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని, రైతుల సమక్షంలోనే సానుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను అంటూ ఈ సందర్భంగా తాసిల్దార్ గోవింద హామీ ఇవ్వడంతో రైతులు, నాయకులు శాంతించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట శ్రీరాములు, నాయకులు వాళ్లే జయరాం, పిల్ల అప్పలనాయుడు గొర్లె రమణ, అప్పలనాయుడు, అప్పలనర్సి తదితరులు పాల్గొన్నారు.

## పిన్నవలస గ్రామంలో నవధాన్యాలపై అవగాహన గ్రామసభ



**బాడంగి, జూన్ 3, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలోని ఎన్ఎంఎన్ ఫ్ గ్రామమైన పిన్నవలస గ్రామంలో ఎంఏఓ శిరీష ఆదేశాల మేరకు మంగళవారం గ్రామసభ నిర్వహించబడింది. ఈ సభను వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్ రావు మరియు గ్రామ వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ రావు లు సమన్వయంతో నిర్వహించారు.గ్రామసభలో ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, నవధాన్యాల సాగు మీద రైతులకు అవగాహన కల్పించబడింది. రైతులు కొల్లి రామారావు మరియు కొల్లి కూర్మినాయుడు లకు కిడ్స (ధాన్యపు మిశ్రమపు కిట్‌లు) పంపిణీ చేయగా, రేపు వీటిని పొలాల్లో నాటే కార్యక్రమం చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్యనారాయణ మాట్లాడుతూ, నవధాన్యాల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. భూమి ఎప్పటికీ కప్పబడినందున నేలతల్లి కాపాడబడుతుంది. ఇది పశువులకు మేతగా ఉపయోగపడుతుంది. నేల జీవవైవిధ్యం మెరుగుపడుతుంది. వరి కలుపు తగ్గడం, చీడపీడలు నియంత్రణకు రావడం వంటివి జరిగి, నాణ్యమైన పంటలు వస్తాయని తెలిపారు. అంతేకాక, దిగుబడి పెరగడంతో పాటు, నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి, వాతావరణ మార్పులకు తట్టుకునే శక్తి పంటకు లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు వీఆర్వో ఆర్ ఎస్ కె సభ్యులు కిషోర్ , మహిళా రైతులు, ఐ సి ఆర్ పి లు టి. రామలక్ష్మి, ఎం. సుభద్ర తదితరులు పాల్గొన్నారు.




## పాతికేళ్ల మా బడి - జ్ఞాపకాల గుడి

### సందడి చేసిన పూర్వ విద్యార్థులు



**పలాస, జూన్ 3, మేజర్‌న్యూస్:** పాతికేళ్ల మా బడి.. జ్ఞాపకాల గుడి అంటూ పూర్వ విద్యార్థులు సందడి చేశారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ 25 ఏళ్ల రీయూనియన్‌ను ఆదివారం వైభవంగా నిర్వహించారు. 2000లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చి తమ బాల్య స్నేహాలను మళ్లీ పునఃసంధానించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యారంభ దశలను గుర్తు చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించి,వారి ఆశీర్వాదాలను పొందారు."ఈ పాఠశాలే మా జీవితానికి పునాది వేసింది మేము ఎక్కడున్నా ఎంత ఎదిగినా మా విద్యారంభం ఇక్కడే"అంటూ విద్యార్థులు భావోద్వేగంతో మాట్లాడారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం అందజేస్తామని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు,పాటలతో కార్యక్రమం సందడిగా సాగింది.ముగింపులో అందరూ కలిసి విందు తో ఆనందించారు.పాత జ్ఞాపకాల మధ్య నవ్వులు,ఆనందం, ఆనందభాష్పాలతో రీయూనియన్ ఓ ప్రత్యేక జ్ఞాపకంగా మిగిలిందంటూ పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## "పిడియస్"బియ్యం పట్టుకొన్న విజిలెన్స్



**కొత్తూరు, జూన్ 3, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం బలద గ్రామం లో అక్రమంగా నిల్వచేసిన పిడియస్ బియ్యాన్ని విజిలెన్స్, మరియు రెవిన్యూ అధికారులు దాడి చేసి పట్టుకొన్నారు.మాధవ హరి ఇంటి వరండాలో నిల్వ చేసిన 24క్వింటాల బియ్యం ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ కె బాలకృష్ణ వెల్లడించారు.పట్టుకొన్న పి డి యస్ బియ్యాన్ని సరుబుజ్జిలి యం యల్ యస్ పాయింట్ కు అప్పగించారు. పాత పద్దతి లో రేషన్ డిపోల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతులకు అండగా ప్రభుత్వం



**ఆమదాలవలస, జూన్ 3, మేజర్‌న్యూస్:** రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఓ.వి.పేట నీటి సంఘం అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. బూర్జ మండలం ఓ.వి.పేట సచివాలయంలో మంగళవారం రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలమేరకు ఈ విత్తనాలు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు ప్రభుత్వం నుంచి వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకు పలు సూచనలు చేశారు. నారాయణపురం హైలెవల్ ఛానెల్ పేట డైరెక్టర్ బుడుమూరు సత్యనారాయణ రైతులకు అవసరమైన అన్ని అవసరాల గూర్చి అధికారులతో చర్చించి, రైతులకు వివరించారు. నారాయణపురం ఎడమ కాలువ వైస్.చైర్మన్ బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు సంబంధించిన అన్ని చర్యలను ఎమ్మెల్యే రవికుమార్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణపురం ఎడమకాలువ పేట డైరెక్టర్ బుడుమూరు రమణమూర్తి, బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కంట్లం మాజీ సర్పంచి గిరడ హరిబాబు, వార్డు మెంబరు బి.వి.కృష్ణారావు, అసిరినాయుడు, తిర్లంగి రమణమూర్తి, మల్లేశ్వరరావు, గోవిందరావు, మురళీధర్, అనంతరావు, సూర్యారావు, ప్రకాశరావు, అప్పన్న, అన్నంనాయుడు, గోవిందరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి



**కోటబొమ్మాళి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మహిళలు వారి కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగివుండాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎం. రోషిణి తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయవాదులు, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్స్ లతో ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టం ప్రకారం పని ప్రదేశం అంటే ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలో మహిళలపై ఎటువంటి లైంగిక వేధింపులు జరిగినా తక్షణమే పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా మహిళా ఉద్యోగి లేదా విద్యార్థిని గాని ఇటువంటి వేధకులకు గురైె తన ఫిర్యాదును అందజేయలేని స్థితిలో ఉంటే ఆమె తరపున ఆమె యొక్క రక్తసంబంధీకులు, బంధువులు లేదా తోటి ఉద్యోగులు కూడా ఫిర్యాదులను చేయవచ్చునన్నారు.న్యాయవాదుల సంఘము అధ్యక్షులు ఎల్.శ్రీనివాసులు, ఏపీపీ ఆర్. శాంతి సంతోషి, ఎస్. తిరుపతి మరియు ప్యానెల్ న్యాయవాదులు పల్లి వాసుదేవ రావు, వెంకట రావు, తదితరులు పాల్గున్నారు.

## క్యాన్సర్ తో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**సంతబొమ్మాళి, జూన్ 3, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి మండలం రుంకుహనుమంతుపురం గ్రామానికి చెందిన సైలాడ బాలరాజు (37) ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ క్యాన్సర్ తో మృతి చెందారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు మంగళవారం స్వగ్రామమైన రుంకు హనుమంతుపురం గ్రామంలో అంత్యక్రియలు కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాదులో ఆర్ఎం రిజర్వ్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా గత మూడు సంవత్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స పొందుతుండగా ఈనెల 2వ తేదీ రాత్రి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఒక కుమార్తె ఉన్నారు.

## నీలమణి అమ్మవారి గుడి దగ్గర రోడ్డు డిజైన్ మార్పు చేయాలి

### - నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి - కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి తో రామ్మోహన్ నాయుడు ప్రత్యేక భేటీ



**నరసన్నపేట, జూన్ 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం వద్ద నిర్మిస్తున్న ఆర్ఓబి కారణంగా నీలమణి అమ్మవారి గుడి ప్రాంగణం ఎర్త్ వాల్ వల్ల మూసుకుపోవటం భక్తులకు ఇబ్బందికరంగా మారుతుందని 110 మీటర్ల విడక్ట్ నిర్మాణం చేపట్టి ఆలయానికి నేరుగా వెళ్లే లాగా మార్గం అందించాలని కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి ని రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కలిసి విన్నవించారు. దీనికి సుమారు 8 కోట్ల రూపాయల అదనపు ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

జిల్లా నుండి సాగే జాతీ రహదారి 16 నరసన్నపేట వరకే ఆరు వరసలుగా ఉందని చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై ఉన్న రద్దీ దృశ్య నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు ఆరవరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రని కోరారు.

## ఐఆర్‌టీసీ ఆధ్వర్యంలో విమాన, రైల్లు ప్యాకేజీ

### - వివరాలు వెల్లడించిన టూరిజం ఎగ్జిక్యూటివ్ సంఘు మిత్ర రావుల్




**ఆమదాలవలస, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఐఆర్‌టీసీ ఆధ్వర్యంలో తీర్థయాత్రలకు విమాన ప్యాకేజీ, రైల్లు నడుపుతున్నట్లు ఐఆర్‌టీసీ టూరిజం ఎగ్జిక్యూటివ్ సంఘమిత్ర రావుల్ తెలిపారు. ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాకేజీల గురించి వివరాలు వెల్లడించారు. జూన్ 28వ తేదీ నుంచి జూలై 3వ తేదీ వరకు శాంకరీదేవీ శక్తి పీఠంతో శ్రీలంక రామాయణ యాత్ర పలు దేవాలయాలు దర్శించవచ్చునని తెలిపారు. కేరళ విమాన ప్యాకేజీతో పలు దేవాలయాల దర్శనాలకు సెప్టెంబర్ 12 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు 7 పగళ్ల ప్రయాణానికి, గుజరాత్ పుణ్యక్షేత్రాల, స్టాచు ఆఫ్ యూనిటీ ప్రయాణానికి ఆగస్టు 14వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 9 రాత్రులు, 10 పగళ్ల ప్రయాణానికి తగిన విమాన ప్యాకేజీలను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రయాణాల్లో విమాన చార్జీలు, హోటల్, వసతి, భోజనాలు వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు గంగా రామాయణ పుణ్య క్షేత్ర రైల్ల యాత్ర వారణాసి, అయోధ్యకు ప్యాకేజీ ఉందని ఈ రైలు శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు. జూన్ 14వ తేదీ నుంచి జూన్ 26వ తేదీ వరకు అన్ని వసతులతో కలిపి స్లీపర్ రూ. 16200, 3 ఏసీ 26500, 2 ఏసీ 35000 రూపాయలుగా ధరలు నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ రైలు ప్యాకేజీ యాత్రకు అన్ని సదుపాయాలను ఐఆర్‌టీసీ కల్పిస్తుందన్నారు. వివరాలకు 9281030748, 9281495847, 9550166168 నెంబర్లను సంప్రదించాలన్నారు. విశాఖపట్నం రైల్వేస్టేషన్ గేట్ నెంబర్1లో ఉన్న ఐఆర్‌టీసీలో ప్యాకేజీ వివరాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్యాకేజీలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్టేషన్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, ఛీఫ్ కమర్షియల్ జి.దినేష్ పాల్గొన్నారు.

## ఐక్యంగా ముందుకు సాగాలి



**ఉక్కునగరం, జూన్ 3, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలని స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. చంద్ర శేఖర్ సూచించారు . ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఉక్కు నగరం లోని " సీ," భవన్ లో తెలంగాణ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1200 బలి దానం చేశారని , వారి బలిదానం తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు , నీళ్ళు ,నిధులు, నియామకాల కోసం రాష్ట్ర ప్రజలు ఉద్యమించారని ,అన్నారువిశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉద్యోగుల సంస్థ ప్రగతికి కృషి చేస్తూనే ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ ఉక్కు నగరం లో ప్రతి ఏటా తమ సంఘం ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సి. ఐ దాలి బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆ రాష్ట్ర ప్రజలు చేసిన ఉద్యమం త్యాగ పూరిత మని , అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు సుగమం అయ్యిందని అన్నారు. భూక్యా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎన్. కుమార స్వామి ,, ప్రతినిధులు జి. మల్లేశం , టి. ప్రభాకర్ , ఎన్. నర్సింగరావు , జె.శ్రవణ్ కుమార్, చంద్ర కిరణ్ ,చంద్ర మౌళి, " సీ" సంయుక్త కార్యదర్శి ఆర్. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ యూనిట్ సభ్యులు పాల్గొని దొడ్డి కొమురయ్య పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ డైరెక్టర్ ఎం.సేనాపతి , తక్కల్ల పల్లి విజయ్ కుమార్ ,, షేక్ అబ్దుల్ రెహమాన్ , ఉండవల్లి శ్రీనివాసరావు , మద్ది అప్పల రెడ్డి ,మాచర్ల అచ్చయ్య పాల్గొన్నారు .

## యూత్ టైక్వాండో క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు



**మధురవాడ, జూన్ 3, మేజర్‌న్యూస్:** గాజువాకలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో యూ త్ టైక్వాండో క్లబ్ మాధురవాడ తరుపున 36 క్రీడాకారులు పాల్గొనగా 33 పతకాలు కైవసం చెసుకున్నారు అని న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు పి అచ్చుత రెడ్డి మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అచ్చిం నాయుడు తేలిపారు.

బంగారు పతకాలు:-19: సుధీర్, ముఖేష్, గణేష్ కుమార్, జస్వాంత్, జితేష్ కుమార్, నిత్యశ్రీ, జష్విత, ధనలక్ష్మి, వివేక్ అబిషాయ్, నితేష్ కుమార్, కౌషిక్, ప్రనీత్ సాయి, భావన శ్రీ, యోచన, మణికంఠ హిమాన్ష్,ఉదయ్ నిఖిల్, జస్వంత్ సాయి సూర్య,హర్ష వర్ధన్ ,మహేష్.

రజత పతకాలు:-9: శ్రీకర్, సత్యనారాయణ, హరిహరన్, దీక్షిత్, కార్తీక్ రోషన్, దీపక్, కేదారినాధ్, శ్యామల, బాలచంద్ర.

కాంస్య పతకాలు:-5: విశాల్, ఆదిత్య, పవన్, పునీత్, ప్రవల్లిక.ఈ కార్యక్రమములో శ్రీ కనక దుర్గా అండ్ సప్లయర్స్ ప్రొప్రైటర్ కొర్రాయి సురేష్ క్రీడాకారులకు పతకాలు అందజేశారు యూత్ టైక్వాండో క్లబ్ కోచ్ మాకన సురేష్, సుకుమార్ సంపత్, తెలిపారు.

## జూ పార్క్‌ను సందర్శించిన ప్రముఖులు



**ఆరిలోవ, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఇందిరా గాంధీ జులాజికల్ పార్క్ ను విశాఖ పార్లమెంట్ సభ్యులు మాతుకుమిల్లి శ్రీ భరత్, సింగపూర్ కి చెందిన మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్ మంగళవారం తమ బృందంతో కలిసి సందర్శించారు. ఈ పర్యటన పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య ప్రాధాన్య ప్రాంతాలపై వ్యూహాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూరేటర్ జి. మంగమ్మ జూలోని ప్రాణుల వివరాలు, వాటి ఆరోగ్యం జూ విద్య కార్యక్రమాలు పార్కులోని సమృద్ధిగా ఉన్న వృక్ష సంపద, ప్రాణుల జాతులు గురించి అలాగే సందర్శికుల అనుభవాన్ని మెరుగుపరచడం, సంరక్షణ లక్ష్యంగా చేపడుతున్న ప్రాజెక్టుల గురించి వారికి సమగ్రమైన సమాచారం తెలియజేశారు.

జంతువుల అభివృద్ధి కార్యక్రమాలు, పార్క్ నిర్వహణలో చేపడుతున్న చర్యలను మైక్ బార్కే - మండే వైల్డ్ లైఫ్ గ్రూప్ జూన్ నిర్వహణ మరియు నిర్వహణ పట్ల అభినందన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ... విశాఖ జూ పార్కు ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరియు అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని హైలెట్ చేశారని, సింగపూర్ మాండై జూ తరహాలో ప్రమాణాలు ఉన్న పర్యాటక ప్రదేశంగా విశాఖ జూన్ తీర్చిదిద్దాలని సూచించారు.

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా విశాఖ జూ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి అవసరమైన చర్యలు మరియు జూ పార్కులు ప్రపంచస్థాయి జూగా అభివృద్ధి చేయడానికి తీసుకురావాలని తెలిపారు.

## 13 వ వార్డు సమస్యలపై టిడిపి నాయకులు కృషి



**ఆరిలోవ జూన్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ఆరిలోవ, శ్రీకాంత్ నగర్ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం హౌసింగ్ బ్లాక్ నెంబర్ 7 లో నీటి కుళాయి మరమ్మత్తు లు గురించి స్థానికులు వార్డు అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు కి తెలియజేయడంతో వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ ద్వారా సమస్యలు క్లియర్ చేశారు. అదేవిధంగా ఇదే బ్లాక్ పై వున్న వాటర్ ట్యాంక్ విరిగిపోవడం వల్ల అది అధికారుల దృష్టిలో పెట్టారు . ఈ వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడం కొరకు కాలనీ లో ఉన్న ఎన్టీఆర్ సృజన స్రవంతి నీటి సదుపాయము వెంటనే ప్రారంభించాలని వినతిపత్రం ద్వారా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కి తెలియజేసి ప్రారంభించే ఏర్పాటు చేస్తామని స్థానికులకు వార్డు కమిటీ ద్వారా హామీ ఇచ్చారు. వార్డు అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి , బీసీ సెల్ నాయకులు వడిశెల శ్రీను , జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుస్వామి తమ్మిన భాస్కర్ రావుకన్నుమూత



**ఆనందపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం మెట్టమీద పాలెం గ్రామానికి చెందిన తమ్మిన భాస్కరరావు (గురు స్వామి) మృతి చెందారు. తమ్మిన భాస్కర రావు (అయ్యప్ప స్వామి) (85) అయ్యప్ప స్వామి భక్తుడు. ఈయన 108 సార్లు మాల వేసి శబరిమల వెళ్లారు. ఆయన సమక్షంలో వేలాది మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ఈయన 4 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఇతనికి భార్య లక్ష్మి, కుమా రులు, మణికంఠ, చంటి ఉన్నారు. ఈయన మృతి వార్త తెలుసుకున్న భక్తులు, గ్రామస్థులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఒక్రిడ్జ్ వైజాగ్ విద్యార్థులు

## ఎన్ ఎ ఇ-యూనిసెఫ్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025కు ఎంపిక

**భీమునిపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, సింగనబంద ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నుండి నాలుగు మంది విద్యార్థులు ఆనందిత, ఐశ్వర్య, విభా మరియు వృషాలి ఈ సంవత్సరం జూన్‌లో అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో ఉన్న ది విలేజ్ స్కూల్ వద్ద నిర్వహించనున్న నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ (ఎన్. ఎ. ఇ) -యూనిసెఫ్ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ బృందానికి ఒక్రిడ్జ్ విజాగ్ సోషల్ ఇంపాక్ట్ లీడ్ అయిన మధురి గుప్త మార్గదర్శకత్వం వహించనున్నారు. ఈ వారంపాటు జరిగే సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్.ఎ. ఇ. పాఠశాలల విద్యార్థుల నాయకుల్ని ఒకచోట చేర్చనున్నారు. వారు నాయకత్వ లక్షణాలపై శిక్షణ పొందే వర్క్‌షాపులు, చర్చలు, గ్రూప్ ప్రాజెక్ట్స్ లో పాల్గొంటారు. ఇందులో సమాజంలో అంతర్భావిత్వం, యూనిసెఫ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ( ఎస్. డి. జి. ఎస్) పై అవగాహన, పియర్ టాక్స్, మరియు వరల్డ్ చిల్డ్రన్స్ డేకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఉంటాయి. గత మూడు సంవత్సరాలుగా ఒక్రిడ్జ్ వైజాగ్ విద్యార్థులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపించే ప్రయత్నాలు చేశారు. "మా విద్యార్థులపై మాకు గర్వంగా ఉంది. ఈ సమ్మిట్ ద్వారా వారు ప్రపంచ స్థాయిలో విలువైన అనుభవాలను పొందుతారు," అని స్కూల్ ప్రిన్సిపల్ శైల భమిడిపాటి చెప్పారు. "ఇది వారి నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా సమాజంలో సత్యమైన మార్పుకు దారి తీయగలుగుతుంది. ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం విద్యార్థులను ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనగల నాయకులుగా తీర్చిదిద్దడంలో నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.



# పేదల బియ్యాన్ని బుక్కేస్తున్న మాఫియాలు..!







**(మొదటి పేజీ తరువాయి)**

రెచ్చిపోతున్నారు. రెవెన్యూ, పౌరసర ఫరాల శాఖ కనుసన్నల్లోనే చౌక బియ్యం పక్క దారి పడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రేషన్ బియ్యంతో దొరికిన అక్రమ వ్యాపారులపై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు ఎన్ని కేసులు పెడుతున్నా బెదరడంలేదు. జిల్లా వ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు అన్నీ తెలిసి కళ్లు మూసుకుని కూర్చుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతకొత్త నిర్ణయం తీసుకున్నారు.ప్రజలు ఇక పై రేషన్ డిపోలలోనే బియ్యం తీసుకోవాలని చెప్పడం జరిగింది. జూన్ ఒకటవో తేదీ నుంచి ఇది అమల్లోకి వచ్చింది ఆ తరువాత షరా మామూలేగానే అక్రమ వ్యాపారం సాగుతోంది.

## నల్లబజార్ కు తరలిపోతున్న రేషన్ బియ్యం..

ప్రభుత్వం రేషన్ బియ్యం కిలో రూ.43.40కు కొనుగోలు చేసి రేషన్ కార్డుదారులకు ఉచితంగా అందిస్తోంది.ఆ బియ్యాన్ని కిలో రూ.15 నుంచి రూ.16ల వరకు అక్రమ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కొందరైతే వినియోగదారుల వద్ద నుంచి బియ్యా న్ని కొనుగోలు చేస్తున్నారు. అనంతరం బియ్యాన్ని ద్విచక్ర వాహనాల్లో రహస్య ప్రాంతాలకు తరలి స్తారు.రాత్రి వేళల్లో దాచిన గొడౌన్ల నుంచి బియ్యాన్ని భారీ వాహనాలపై నల్లబజారు,రైస్ మిల్లులకు తరలించేస్తున్నారు. విశాఖలోని పలు గ్రామాల్లో సుమారు 40 శాతం రేషన్ బియ్యం మాఫియా చేతుల్లోకి చేరి పోతుంది. చాలా గ్రామాల్లో అడ్డూ అదుపూ లేకుండా రేషన్ బియ్యం పక్కదారి పడు తుంది. రైస్ మిల్లర్లకు అక్రమ వ్యాపారులు కిలో రూ.30 నుంచి రూ.32ల పైనే విక్రయిస్తున్నట్టు సమాచారం.మిల్లర్లు ఈ బియ్యాన్ని మరోసారి మరపట్టించి,పాలిష్ చేసి వాటినే బ్రాండెడ్ బియ్యంగా బహిరంగ మార్కెట్లో కిలో రూ.40 నుంచి రూ.50ల వరకు విక్రయించుకుంటున్నారు.

## అక్రమ వ్యాపారం ఇలా..

పలువురు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ కోట్ల రూపాయలు ఆర్జించారనే పుకార్లు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని,తద్వారా వారి నుంచి చౌకబియ్యం కొనుగోలు చేసి తాము ఏర్పాటు చేసుకున్న రహస్య గొడౌన్లకు తరలిస్తున్నారు. కొనుగోలు తతంగం పూర్తయ్యాక వ్యాపారులతో రహస్య సంబంధాలు కొనసాగించే అధికారులకు సమాచారం చేరవేస్తారు. అప్పుడు వారు చెప్పిన రోజున, చెప్పిన సమయంలో టాటా ఏస్లు, ఆటోలు, లారీలు, మినీవాహనాలపై ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే విధానంలో సాగుతోంది. పలు దుకాణాల వద్ద రేషన్ బియ్యం క్రయవిక్రయాలు బహిరంగంగానే సాగుతున్నాయి. జూన్ ఒకటి నుంచి ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా గురించి ప్రభుత్వ అధికారులు, ఇతర శాఖ అధికారులకు తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. బియ్యం మాఫియా నుంచి దండిగా మామూళ్ళు అందడం వల్లే వారు చూసీ చూడ నట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేక పోలేదు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధి కారుల వరకు ముడుపులు చేరడంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

## లాభసాటి వ్యాపారం..!

రేషన్ బియ్యం రీసైక్లింగ్ పలువురు అక్రమార్కులకు లాభసాటి వ్యాపారంగా మారింది.దీంతో పలువురు మిల్లర్లు తమ అక్రమ దందా బాగోతం బయటపడకుండా చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు. రేషన్ దుకాణాల నుంచి దొడ్డిదారిన వచ్చిన బియ్యాన్ని ఆగమేఘాలపై ప్రభుత్వ సంచుల్లోకి (ఎఫ్సీఐ సంచుల్లోకి) మార్చేయడంతో పాటు రికార్డులను తారుమారు చేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని తిరిగి సీఎంఆర్ కింద ప్రభుత్వానికే అమ్ముతూ కోట్లు సంపాదిస్తున్నారు. ఒకప్పుడు జిల్లాలో 30శాతం జరిగిన రీసైక్లింగ్ దందా నేడు రెట్టింపులోకి చేరడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. అయితే బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, పోలీసుశాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అక్రమార్కులకు కలిసివస్తోంది.

## దందాకు అడ్డాలుగా రేషన్ దుకాణాలు..!!

జిల్లాలో ప్రధానంగా దందా రెండు రకాలుగా జరుగుతున్నది. ఒకటి లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని ఇంటింటికీ తిరిగి కొంతమంది సేకరిస్తుండగా, రెండోది రేషన్ దుకాణాల నుంచే పక్కదారి పట్టించడం. ఇందులో రేషన్ డీలర్లు లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని, వారికి బియ్యం బదులు డబ్బులు ఇస్తూ, బియ్యాన్ని అక్రమార్కులకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అధికారులు పలు రేషన్ దుకాణాల్లో జరిపిన తనిఖీల్లో కేటాయించిన బియ్యం నిల్వలు, పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసాలు ఉండడమే నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ క్రమంలో డీలర్లకు నోటీసులు కూడా జారీ చేశారు.అయినప్పటికీ రేషన్ డీలర్ల తీరు మారడం లేదు. పెద్ద ఎత్తున బియ్యం నల్ల బజారుకు తరలించడంలో వీరి ప్రమేయం ఎక్కువగా ఉంది. సంబంధిత అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు ఉంటున్నారు. అధికారులకు కూడా డీలర్ల నుంచి పెద్ద ఎత్తున ముడుపులు చేరడంతో అధికారులు తమ కళ్ళముందే అక్రమాలు జరుగుతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

## గుట్టు చప్పుడుగా పక్క రాష్ట్రాలకు..

గుట్టుచప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం తరలుతున్నది. ఈ దందా అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. లబ్ధిదారుల నుంచి తక్కువ రేట్కే రావడం, మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా నడుస్తున్నది.ఇతర రాష్ట్రాలకు రైస్ గుట్టుచప్పుడు కాకుండా తరలింపు రెచ్చిపోతున్న అక్రమార్కులు రోడ్డు, రైల్వే మార్గాల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు పలు రైస్మిల్లుల్లోనూ రీసైక్లింగ్ వ్యాపారం డీలర్ల సహకారంతో నేరుగా రేషన్ షాప్ల నుంచే డంపింగ్ దాడులు చేస్తున్నా కట్టడి చేయలేకపోతున్న యంత్రాంగం శాఖల మధ్య సమన్వయలోపమే కారణంగా కనిపిస్తుంది.

## అడ్డంగా దోచుకుంటున్న మాఫియా..

ప్రభుత్వ బియ్యాన్ని మిల్లు ద్వారా సన్న బియ్యం కింద తయారు చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. శివారు ప్రాంతాల్లో ఉన్న మిలల్లో ఈ దందా విచ్చలవిడిగా జరుగుతుంది. ప్రవేట్ వాహనాలు నుండి తరలిపోతున్న ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తూ కూర్చుంటుంది. చిన్న చిన్న దుకాణాల పై దాడులు చేసి చేతులు దులుపేసుకుంటున్నారు. నెలవారీ మామూలు ఉండడంతో రైస్ మిల్లర్ వైపు కనీసం అధికారులు తొంగి చూడడం లేదు. ప్రస్తుతం విశాఖలో భారీగా ఈ రైస్ మాఫీయా దందా పెరిగింది.చాలామంది పేదల పేర్ల మీద వీరే మాఫీ చేసి ఆ బియ్యం బుక్కేస్తున్నారు. ఎదో వంక తో చదువు రాని పేదవారికి మాయ చేసి వాళ్ళతో బయోమెట్రిక్ వేయించి వాళ్ళ కడుపులు కొడుతున్నారు.వందల టన్నుల కొలది పిడిఎస్ రైస్ మాయ మవుతున్న అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్ర పోతున్నారు.జిల్లా కలెక్టర్ ఒక్కసారైనా రేషన్ దుకాణాలపై దాడులు చేయలేదనే విమర్శలు ఉన్నాయి. కనీసం ఆకస్మిక తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు.

# మహానాడు విజయవంతంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం

**రామభద్రపురం, జూన్ 3, మేజర్ న్యూస్:** ఇటీవల కడవలో మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో తెలుగుదేశం కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వచ్చిందని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావులు అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో మంగళవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ నెలలో అన్నదాత సుఖీభవ, తల్లి వందనం పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వంలో భారీ ఎత్తున పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ



ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎంఎస్ఎంఈ పార్క్యులు స్థాపించి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడికి పక్కా ఇళ్లు నిర్మాణం చేయడానికి లక్షలాది ఇళ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం యువ నాయకుడు గంటా సాయికుమార్ కూడా పాల్గొన్నారు.

# వైకాపా ఐదేళ్ల పాలనే వెన్నుపోటు పాలన: మధు



**గరుగుబిల్లి, జూన్ 3, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బుధవారం తలపెట్టిన వెన్నుపోటు దినం కార్య క్రమం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమంమరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు.మండ ల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.వైకాపా ఐదేళ్ల పాలన ప్రజలకు వెన్నుపోటు పాలన అని అభివర్ణించారు.గెలిచిన వెంటనే అవ్వతాతలకి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచుతానని చెప్పి గెలిచిన తర్వాత సంవత్సరానికి 250 పెంచు కుంటూ పోతానని ప్రజలకు మోసం చేయడం నిజం కాదా అని,అలాగే నవరత్నాలు అని చెప్పి నవ మోసా లు చేసి ప్రజలకు వెన్నుపోటు పొడి చిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.నిరుద్యోగ యువతకు మోసం చేసి ఐదేళ్లు కాలయాపన చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే చూడలేక వైకాపా నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయచంద్ర దంపతులు



**పార్వతీపురం, జూన్ 03, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ పండుగలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుండే వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అనూష దంపతులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ మూడేళ్ల తర్వాత శ్రీ ఇప్పల పోలమ్మ, శ్రీ ఎర్రకంచెమ్మ పండుగలు అంగరంగ వైభవంగా జరుగుతుండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పండగలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది అమ్మవారి దర్శనానికి భారీ ఎత్తున భక్తులు రావడం ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగింది అనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్వతీపురం పరిసర ప్రాంతాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే విజయ చంద్ర తెలియజేశారు.

## సాగుచేస్తున్న గిరిజనులకు 'డి' పట్టాలు ఇచ్చేవరకు పోరాడతాం: గంగునాయుడు



**గుమ్మలక్ష్మీపురం జూన్ 3 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం , అలమండ రెవిన్యూ లో సర్వేనంబర్ 177 గత 40 సంవత్సరాలుగా సాగుచేస్తున్న గిరిజనులకు, పేదలుకు డి పట్టాలు ఇవ్వాలని మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ, జియ్యమ్మవలస మండలం లో అలమండ, రెవెన్యూ లో సుమారు ,100 ఎకరాల భూమిని గత 40 సంవత్సరాలుగా సాగుచేస్తున్నారని, అనేక సార్లు పట్టాలు కోసం దరఖాస్తులు చేసినప్పటికీ ఇంత వరకు పట్టాలు మంజూరు చేయలేదని అన్నారు. ఒక్క అలమండ పంచాయితీ కాకుండా తుంబలి, చంద్రశేఖర్ రాజుపురం, రావాడ, లక్ష్మీ పేట, బల్లేరు, కిడిగేసు గ్రామాల్లో ఆనేక మందికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారులు కనీసం సర్వే చేసి సాగు గుర్తించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు తహసీల్దార్ స్పందిస్తూ, పరిశీలన చేసి అర్హులుకు పట్టాలు ఇస్తామని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి కె. సీతారాం,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భూటాల మోహన్ రావు,గిరిజనసంగం మండల కార్యదర్శి గోరపాడు సోమయ్య గిరిజనులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన పద్మావతి



**సీతానగరం జూన్ 3 మేజర్ న్యూస్:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటిడిఏ ఉప జిల్లా వైద్యశాఖాదికారి డాక్టర్ కె.వి.ఎ.స్ పద్మావతి మంగళవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వైద్య సేవలను సక్రమంగా అందించాలన్నారు. కరోనా మళ్ళీ వ్యాప్తి చెందుతుందని, ప్రజలు జాగ్రత్తలతో ఉండేలా అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో రికార్డులు, ల్యాబ్ తదితర అంశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యులు ఉషారాణి, సిహెచ్ఓ ఎస్వీ రమణ, సీనియర్ అసిస్టెంట్ మురళి, హెచ్వీ భవానీ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సూరంపేటలో పారిశుధ్య పనులు



**సీతానగరం, జూన్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని సూరంపేట పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు చేపట్టారు ముందుగా గ్రామం కాలువలలో పూడికలు మంచినీరు ట్యాంకుల్లో క్లీనింగ్ అలాగే బీజింగ్ చల్లడం చేపట్టారు అలాగే గ్రామంలో ఎక్కడ పారిశుధ్య సంబంధించి సమస్యలు ఉండకూడదని ఉద్దేశంతో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినంను విజయవంతం చేయాలి



**గరుగుబిల్లి, జూన్ 3 ,మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్ను పోటు పొడిచిందని దీని నిరసిస్తూ వెన్నుపోటు దినముగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ప్రకటించిన నేపథ్యంలో బుధవారం కురుపాం మండల కేంద్రంలో నిర్వహిం చనున్న కార్యక్రమమును విజయవంతం చేయాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలానికి సంబంధించిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఖడ్గ వలస జంక్షన్‌కు ఉదయం 9 గంటలకు చేరుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఖడ్గవలస జంక్షన్ నుంచి కురుపాము ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు అనేవి ఏవి కూడా ప్రజలకు నెర వేర్చ లేదన్నారు. ఈమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం నిర సన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు అచ్యుతరావు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.




## సీసీ రోడ్డుకి ఇరువైపుల కాల్వలు నిర్మించకుంటే ఆందోళన



- **కాల్వలు నిర్మించకపోవడంతో రోడ్డుపై నీరు ఇళ్లల్లోకి చేరుతున్న వైనం**
- **కాల్వలు నిర్మించకపోతే తదుపరి రోడ్డు పనులు అడ్డుకుంటామంటున్న బాధిత గ్రామస్తులు**
- **అధికారులు స్పందించకుంటే రోడ్డుపై రాకపోకల నిలుపుదల.?**
- **ములక్కాయ వలస , పాపయ్య వలస, కొయ్యన పేట గ్రామస్తులు హెచ్చరిక**

**మక్కువ , జూన్ 3 ,(మేజర్ న్యూస్ ) :** రోడ్లు భవనాల శాఖ నిర్వాకం పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం లో ములక్కాయ వలస , పాపయ్య వలస గ్రామస్తులకు శాపంగా మారింది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మక్కువ నుండి చినబోగిలి రోడ్డు నిర్మాణంలో భాగంగా ములక్కాయవలస , పాపయ్య వలస , కొయ్యనపేట , వెంకట భైరవపురం గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. అంతవరకు బాగానే ఉంది. కానీ వెంకట భైరపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సిసి డ్రైనేజీ రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. కానీ కొయ్యనపేట , పాపయ్య వలస , ములక్కాయ వలస గ్రామాల నడిబొడ్డులో వేసిన సిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో ఆయా గ్రామస్తులకు రోడ్డు నిర్మాణం శాపం గా మారింది. రోడ్డుకి ఇరువైపులా సిసి డ్రైనేజీలు నిర్మించకపోవడంతో వర్షం కురిసిన సమయంలో రోడ్డు పైనుండి నీరు రోడ్డుకి ఇరువైపులున్న ఇండ్లలోకి చొరబడడంతో గృహస్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సమీప ఇండ్ల కంటే రోడ్డు ఎత్తు కావడంతో రోడ్డుపై ప్రవహించే నీరు బయటకు వెళ్లేందుకు కాల్వలు నిర్మించకపోవడంతో సమీప గృహాల్లోకి చొరబడుతుంది. ఈ కారణంగా బాధిత గృహస్తులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రోడ్డు నిర్మించారన్న ఆనందం కంటే.! సీసీ రోడ్డు నిర్మాణం పుణ్యమా అంటూ మా గృహాలు నివాసయోగ్యానికి పనికి రాకుండా పోతున్నాయని సమీప గృహస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా సిసి డ్రైనేజీలు నిర్మించకపోతే రోడ్డుకి ఇరువైపులా ఉన్న తమ గృహాలకు జరిగిన నష్టానికి పరిహారం అందించాలని బాధిత గ్రామాల నివాస గృహ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ



ఇంజనీరింగ్ అధికారులు స్పందించి ములక్కాయ వలస, పాపయ్య వలస , కొయ్యన్నపేట గ్రామాల్లో నిర్మించిన సిసీ రోడ్లకు ఇరువైపుల సిసి డ్రైనేజీలు నిర్మించాలని , లేనిపక్షంలో తదుపరి జరగనున్న రోడ్డు పనులను అడ్డుకోవడమే గాక, రోడ్లపై రాకపోకలను నిలుపుదల చేసి ఆందోళన చేపడుతామని సంబంధిత గ్రామాల బాధిత నివాస గృహస్తులు హెచ్చరిస్తున్నారు. తమకు జరిగిన నష్టం పై ఇప్పటికే ఆయా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని పాపయ్య వలస గ్రామానికి చెందిన కొల్లి సత్యనారాయణ , కాశీపట్నం మాజీ సర్పంచ్ కోట్ల నారాయణరావు వాపోతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు నేటికైనా స్పందించి ఆయా గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్డుకి ఇరువైపులా సిసి డ్రైనేజీలు నిర్మించి సమీప గృహస్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## నేడు జరిగే వెన్ను పోటు దినంతో ప్రభుత్వాన్ని నిలదీద్దాం



**పార్వతీపురం, జూన్ 03, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసినా చంద్రబాబు పై పార్వతీపురం మండల కేంద్రం క్యాంప్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలిసి జూన్ – 4 వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహణ ఏడాది క్రితం సాధారణ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి, గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ యొక్క మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్రంలో గల అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పిలుపును అందుకుని ఈ నెల 4వ తేదీ “వెన్నుపోటు దినం” నిరసన కార్యక్రమం మన పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో రేపు బుధవారం ఉదయం 10 గంటలకు వైయస్ఆర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ నిరసన కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పార్వతీపురం మండలం పరిధిలో గల ప్రతీ ఒక్క గ్రామం నుంచి కూడా స్థానిక ప్రజలను కలుపుకుని వైసిపి శ్రేణులు అంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్ క్యాంప్ కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి నిర్వహించిన వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ సమావేశంలో పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ సిద్దా జగన్నాథం, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షులు బలగ నాగేశ్వరరావు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి యాండ్రాపు తిరుపతిరావు, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బంకపల్లి వాసుదేవరావు, ఎంపీటీసీ బడే రామారావు, ఎక్స్ పిఏసిఎస్ అధ్యక్షులు తీళ్ళ శివున్నాయుడు, సర్పంచ్ రెడ్డి విజయ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని మరింత పటిష్ట పరిచేందుకు
# కృషి చెయ్యండి: బెల్లాన



**చీపురుపల్లి జూన్ 3 మేజర్ న్యూస్:** వైసీపీని మరింత పట్టిష్ట పరిచేందుకు అందరూ కృషి చేద్దామని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, సోషల్ మీడియా విభాగం వై.వాసు నాయుడు, సాంస్కృతిక విభాగం బలివాడ నరేంద్ర కుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులు గందవరపు హేమంత్ కుమార్, చీపురుపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కో- కన్వీనర్ ఎల్. ప్రభాత్ కుమార్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ను మంగళవారం ఆయన నివాసంలో కలిసి తమపై నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి పార్టీ కార్యక్రమాలలో విరివిరిగా పాల్గొనాలని, అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండ గట్టాలన్నారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సహకారాలైనా అందిస్తాఅని పార్టీకి ప్రతి ఒక్కరి అండ దండలు ఉండాలని, 4తేదీన జరగబోయే వెన్నుపోటు దినం విజయవంతం చేయాలని చంద్రశేఖర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జిపురపు విజయ్, మహంతి మురళి, వెంకీ, గణేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 164 సీట్ల విజయం.. ప్రజలు చెప్పిన మార్పు సంకేతం
### తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్



**గుమ్మలక్ష్మీపురం/కురుపాం,జూన్ 4, (మేజర్ న్యూస్):**ఎన్డీఏ కూటమి 2024లో సాధించిన 164 అసెంబ్లీ సీట్ల ఘన విజయానికి నేడు (జూన్ 4) సమర్థవంతంగా ఒక సంవత్సరం పూర్తవుతోందనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరీచర్ల వీరేశ్ చంద్రదేవ్ అన్నారు. గత ఏడాది ఇదే రోజు ప్రజలు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందనీ,ఇది కేవలం ఓటు కాదు – ప్రజల కోపం, నమ్మకం, ఆశల ఫలితం అని అన్నారు. “అహంకార ప్రభుత్వానికి చరమగీతం, అభివృద్ధికి ఆహ్వానం,” అని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, పరిపాలనాపరంగా చాలా వెనుకబడ్డదని ఆయన తెలిపారు. “అవినీతి, అరాచకానికి ప్రజలు నో చెప్పారు. చంద్రబాబు నాయకత్వాన్ని మళ్లీ నమ్మారు,” అని అన్నారు. ఈ ఏడాది కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు మళ్లీ మొదలయ్యాయని, పెట్టుబడులు వస్తున్నాయని, రైతులకు, విద్యార్థులకు, యువతకు భరోసా కలిగిందని తెలిపారు. “164 సీట్ల విజయాన్ని మేము ఒక్కరోజు జ్ఞాపకంగా కాదు – ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యతగా చూస్తాం,” అని వీరేష్ చంద్రదేవ్ అన్నారు.

## వేసవి శిక్షణ శిబిరానికి చక్కని స్పందన



**గరుగుబిల్లి, జూన్ 3, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాల యంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కు మంచి స్పందన లభిస్తోం ది.ఈమేరకు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యార్థులకు మంగళ వారం క్రీడా పోటీలను నిర్వహించా రు.విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిర మును గ్రంథాలయంలో నిర్వహించ డం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈమేర కు వేసవి శిక్షణ శిబిరమును విద్యా ర్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంథా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## పార్వతీపురం జిల్లా క్రైమ్ పోలీసుల విజ్ఞప్తి



**పార్వతీపురం, జూన్ 03, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలో మంగళవారం జరుగుతున్న ఇప్పిలి పోలమ్మ, ఎర్ర కంచమ్మ మరియు బంగారమ్మ తల్లుల పండుగ సందర్భంగా, సిరిమనోత్సవాలు, దేవాలయాల దర్శనలు, మరియు ఉత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు సమీకరిస్తున్నారు.ఈ వేళల్లో, జేబుదొంగలు మరియు బంగారు గొలుసులు తెంపుకొని పారిపోయే దొంగలు సంచరించే అవకాశముంది. అందువల్ల, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి. మీరు ధరించే బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు, సెలఫోన్లు మరియు నగదును సురక్షితంగా ఉంచుకోండి.దేవాలయాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఉత్సవ ప్రాంగణాల్లో జాగ్రత్త వహించండి. అనుమానాస్పదంగా అనిపించే ??క్తులను గమనించిన వెంటనే సమీప పోలీసులకు తెలియజేయండి లేదా డయల్ 100,112 లకు తెలియపరచగలరుఇటువంటి దొంగతనాలకు అవకాశం ఇవ్వకుండా, మన పండుగను శాంతియుతంగా జరుపుకుందాం. ప్రజలు అందరూ సహకరించగలరు.

## యోగాంధ్ర సందర్భంగా రంగవల్లులు పోటీలు



**గరుగుబిల్లి, జూన్ 3, మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నిర్వహించిన రంగవల్లుల పోటీలలో మండలంలోని ఉల్లిభద్ర సెక్టార్ పరిధిలోని ఉలిభద్ర, తదితర గ్రామాల్లోని అంగన్వాడి వర్కర్ లు పాల్గొన్నారు.ఈమేరకు అంగన్వాడి వర్కర్లు మరడాన కల్పన, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేసిన ముగ్గులు వేశారు. ముగ్గులు పరిశీలించిన అనంతరం అంగనవాడి వర్కర్లను అధికారులు అభినందించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, సూపర్వైజర్ రౌతు లక్ష్మిల ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు అంగనవాడి వర్కర్లతో ర్యాలీలను నిర్వహించారు. ఈసందర్భంగా డబ్బులు కంటే ఆరోగ్యం ముఖ్యం అని యోగాను అలవాటుగా మార్చుకోవాలని తెలియజేశారు.యోగా వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్ నల్ల గౌరమ్మ మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను కనీసం అరగంట చేయడం వలన దానిపై శ్రద్ధ పెరిగి చక్కటి యోగాను చేసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిలిస్ట్ మృతి




**బొబ్బిలి,జూన్ 03: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, పారాది గ్రామ సమీపంలో, ఉదయం 11 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో,ముగడ గ్రామానికి చెందిన తూముల సత్యం అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగింది. ఇతనికి భార్య, ఒక కుమారుడు మరియు ఒక కుమార్తె కలరు. పట్టణ సిఐ కె సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.వో కార్యాలయం మంగళవారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా లో తప్పులు లేకుండా ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర ఎన్నికల అంశములపై చర్చించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గౌరి శంకర్రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇప్పలపోలమ్మ, ఎర్రకంచమ్మ అమ్మవారి దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు





- **సిరిమాను తయారీ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,**
- **సురక్షితమైన, సులభమైన దర్శనం చేసుకునే విధంగా చర్యలు జిల్లా ఎస్ పి**
- **సిరిమాను,అమ్మవారి ఘటాలు ప్రాంతాలని పరిశీలించి తగు సూచనలు, సలహాలిచ్చిన జిల్లా ఎస్పి**
- **ట్రాఫిక్ రద్దీ ని బట్టి డైవర్షన్ చేసే విధంగా రూపొందించుకోవాలని అధికారులకు ఆదేశం**

**పార్వతీపురం, జూన్ 03, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలో ఈ నెల 1,2,3 తేదీల్లో జరిగే శ్రీ ఇప్పలపోలమ్మ, ఎర్రకంచమ్మ అమ్మవార్ల పండగ సజావుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాను, భక్తులు సులువుగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జూన్ 03న తెలిపారు. పార్వతీపురం పట్టణంలో గల శ్రీ ఇప్పలపోలమ్మ, ఎర్రకంచమ్మ అమ్మవార్ల ప్రధాన ఆలయాలను, సిరిమాను ఏర్పాట్లును జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి జగన్నాధపురం లోని శ్రీ ఎర్రకంచమ్మ అమ్మవారి ప్రధాన ఆలయం, సందర్శించి, భక్తుల క్యూ లైన్స్, బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. సిరిమాను తయారీ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి, సిరిమాను తిరిగే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖాధికారుల సహాయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.శ్రీ ఇప్పలపోలమ్మ, ఎర్రకంచమ్మ అమ్మవార్ల పండగలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, పండగను శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 400మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తును రెండు షిఫ్టుల్లో ఏర్పాటు చేసి, భక్తులు సులువుగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు. పండగ రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా, వాహనాల రెగ్యులేషను, ట్రాఫిక్, భక్తుల రద్దీని, సిరిమాను/ఘటాలు తిరిగే రూట్లను డ్రోన్స్ తో పర్యవేక్షిస్తామన్నారు. పండగ బందోబస్తును పార్వతీపురం ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన,పర్యవేక్షిస్తారన్నారు.అదేవిధంగా అమ్మవార్ల పండగ సందర్భంగా క్యులైన్ల వద్ద, ట్రాఫిక్, సిరిమాను తిరిగే ప్రదేశాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గుడి లోపల, క్యులైన్ల వద్ద,ముఖ్యకూడల్లవద్ద,సిరిమాను తిరిగే ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ఫుటేజులును, అదేవిధంగా సిరిమాను కార్యక్రమాన్ని సిరిమాను తిరిగే ప్రదేశాలలో డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి పరిసర ప్రాంతాలలో తీసిన ఫుటేజులును వీక్షించేందుకు తాత్కాలికంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ను జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి పర్యవేక్షించి, గుడి లోపల, క్యులైన్ల వద్ద, సిరిమాను తిరిగే ప్రదేశాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కమాండ్ కంట్రోల్ నుండి పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను అప్రమత్తం చేయాలని విధులు నిర్వర్తించే అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీచేసారు.. అవసరం మేరకు సోలార్ సిసి కేమరాలును సిరిమాను తిరిగే ముక్యకూడల్ల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పండగ సందర్భంగా జనసంచారం ఎక్కువగా వుంటుంది, సిరిమాను వీక్షించేందుకు జనాలు గుంపులుగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, దొంగతనాలు ఆస్కారం లేకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా క్రైమ్ పోలీస్ వారిచే ఆటోలో అనౌన్స్మెంట్ చేస్తూ తగు సూచనలు,హెచ్చరికలు జారీచేస్తున్నాం అనిజిల్లా ఎస్పీ తెలిపారు.వాహనదారులకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, జూన్ 03న హెవీ వెహికల్స్ వాహనదారులుకు వాహన చోదకులకు కొన్ని ఆదేశాలు జారీచేసారు.

విజయనగరం నుండి వచ్చిన హెవీ వెహికల్స్ ఆరోజు సాయంత్రం 05.00 గంటల నుండి సిరిమానోత్సవం అయినంత వరకు సుమారు అర్ధరాత్రి 02.00 గంటల వరకు పట్టణంలోకి అనుమతించబడవు. నర్సిపురం దగ్గర హెవీ వెహికల్స్ ఆపబడు తుంది.కార్లు ,ఆటోలు ,మోటార్ సైకిల్స్ మాత్రమే ఆర్టీసీ కాంప్లెక్స్ ఫ్లైఓవర్ మీదుగా పాలకొండ వైపు మరియు రాయగడ వైపు వెళ్లాలి అనుకుంటే ఫ్లైఓవర్ నుండి కొత్తవలస మీదగా చంద్రంపేట నుండి అర్తాం వైపు అనుమతించబడును.రాయగడ నుండి వచ్చిన హెవీ వెహికల్స్ సాయంత్రం 05.00 గంటల నుండి సినిమానోత్సవం అయినంత వరకు సుమారు అర్ధరాత్రి 02.00 గంటల వరకు పట్టణంలోకి అనుమతించబడవు. అర్తాం దగ్గర హెవీ వెహికల్స్ ఆపబడు తుంది.కార్లు ,ఆటోలు ,మోటార్ సైకిల్స్ మాత్రమే అర్తాం, చంద్రంపేట, కొత్తవలస మీదుగా పాలకొండ వైపు మరియు బొబ్బిలి వైపు వెళ్లాలి అనుకుంటే ఫ్లైఓవర్ నుండి బైపాస్ రోడ్డు మీదగాఆర్ టి సి కాంప్లెక్స్ వైపుగా అనుమతించబడును.పాలకొండ నుండి వచ్చిన హెవీ వెహికల్స్ ఆరోజు సాయంత్రం 05.00 గంటల నుండి సినిమానోత్సవం అయినంత వరకు సుమారు అర్ధరాత్రి 02.00 గంటల వరకు పట్టణంలోకి అనుమతించబడవు. నవరి జంక్షన్ దగ్గర దగ్గర హెవీ వెహికల్స్ ఆపబడు తుంది.కార్లు ,ఆటోలు ,మోటార్ సైకిల్స్ మాత్రమే రాయడవైపు వెళ్లాలి అనుకుంటే కొత్తవలస చంద్రంపేట,అర్తాం,మీదుగా రాయగడ వైపు మరియు బొబ్బిలి వైపు వెళ్లాలి అనుకుంటే ఫ్లైఓవర్ నుండి బైపాస్ రోడ్డు మీదగా ఆర్ టి సి కాంప్లెక్స్ వైపుగా అనుమతించబడును.ఆర్ టి సి కాంప్లెక్స్ నుండి పార్వతీపురం టౌన్ మెయిన్ రోడ్డు వైపునకు సినిమానోత్సవం అయినంతవరకు ఎటువంటి వాహనాలు లోపలికి అనుమతించబడవు అని ఆదేశాలు జారీచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట పార్వతీపురం ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన, పార్వతీపురం పట్టణ సిఐ మురళీధర్, ఎస్బీ సిఐ రంగనాథం, సి సి ఎస్ సిఐ అప్పారావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## దళాయివలస గ్రామ సమీపంలో తిష్ట వేసిన ఏనుగులు



**గరుగుబిల్లి, జూన్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని దళాయివలస గ్రామ సమీపంలోని మామిడి తోటల్లో ఏనుగులు తిష్ట వేశాయి.పార్వతీపురం బురదవెంకటాపురం ఆర్ అండ్ బి రహదారికి సమీపంలోని మామిడి తోటల్లో సంచరిస్తుండడంతో రహ దారి మీదుగా ప్రయాణించే వాహన సాధకులు తోపాటు,పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొమరాడ ,జియ్యమ్మ వలస, మండలాల్లో సంచరించిన ఏనుగులు గుంపు మండల పరిధి లోని సుంకి తదితర గ్రామాల్లోకి ప్రవేశించాయి. అయితే ఏనుగులు గుంపు గడిచిన రెండు రోజుల క్రితం గొట్టివలస గ్రామ సమీపంలోకి వచ్చిన కరిరాజులు ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న తోట ల్లో తిష్ట వేశాయి. పార్వతీపురం గరుగుబిల్లి ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న తోటల్లో తిష్ట వేసిన ఏనుగులు ప్రస్తుతం తులసిరామినాయుడు వలస గ్రామ సమీపంలో సంచరించిన ఏనుగులు ప్రస్తుతం దళాయి వలస గ్రామ సమీపంలోని సంచరిస్తుండ డంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రధాన రహదారిపై పక్కనే ఏనుగులు సంచరిస్తుండడంతో వాహన చోద కులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఈప్రాంతం నుండి ఏనుగులు తరలించేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న పార్వతీపురం, కురుపాం, పాలకొండ ఎమ్మెల్యేలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 3 (మేజర్ న్యూస్):** పార్వతీపురంలో మూడేళ్ల తర్వాత ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ తల్లి అమ్మవార్ల పండుగలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామునుండే వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆహ్వానం మేరకు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తదితర ప్రముఖులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండగ సందర్భంగా పార్వతీపురం మొత్తం శోభాయ మానంగా వెలుగొందుతోంది. పట్టణమంతా భారీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎక్కడికక్కడ తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తొలిరోజు నుండి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధికారులు, కమిటీ నాయకులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. దీంతో భక్తులు సంతోషం వెలిబుచ్చుతున్నారు.

## శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి 135వ ఆలయ వార్షికోత్సవములు



**విజయనగరం టౌన్, జూన్ 3, మేజర్ న్యూస్ :** జ్యేష్ఠ శుద్ద దశమి గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ నారాయణం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం దేవాలయం వద్ద ఆయన మాట్లాడుతూ 1890 సంవత్సరం లో నిర్మితమైన ఆలయం 135 సంవత్సరంలు పూర్తి చేసుకుంటుందన్నారు. 2007 సంవత్సరంలో ఆలయ పునః నిర్మాణం చేపట్టిన విషయం గుర్తు చేశారు. శ్రీ వాసవి మాతకు బంగారు చీర, వజ్రకిరీటం ఏర్పాటు, దేవాలయం మొత్తం శీతలీకరణం, అమ్మవారి చరిత్ర చిత్ర పఠంలను ఏర్పాటు చేయుట, ప్రతిరోజూ భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలకు భక్తులు, దాతలు, పాలకమండలి సభ్యులు సహకారం ఎంతోవుందని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 5 గంటల నుండి ఆలయం ప్రధాన అర్చకులు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ గణపతిపూజ,పుణ్యాహవాచనం అమ్మవారికి పంచామృతాభిషేకం,వజ్రకిరీటస్వర్ణకవచ అలంకరణలో అమ్మవారి దర్శనం కుంకుమార్చనలు, వాసవీమూలమంత్రహెూమం, పూర్ణాహుతి,గోపురోత్సవం, నీరాజన మంత్రపుష్పములు సాయంత్రం 6 గంటలకు నుండి(తిరువీధి)ఉత్సవం తదుపరి పంచహారతులు,పవళింపుసేవ, జరుగునని చెప్పారు. భక్తులందరూ ఆలయ వార్షికోత్సవములలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షములు పొందవలసినదిగా శ్రీనివాస్ కోరారు.

## బొబ్బిలి గ్రోత్ సెంటర్ అభివృద్ధిపై
# దృష్టి సారించండి



**బొబ్బిలి, జూన్ 03: మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో వివిధ పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి జె భరత్ ను మాజీ మంత్రి , ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రివర్యులు టి. జి. భరత్ తో మాజీ మంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఆర్ వి సుజయ్ కృష్ణ రంగారావు విజయవాడలో భేటీ అయ్యారు. విజయనగరంజిల్లాలో పరిశ్రమల స్థితిగతులను వివరించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులను సుజయ్ కృష్ణ రంగారావు వివరించారు. ప్రధానంగా బొబ్బిలి గ్రోత్ సెంటర్ అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతం బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో ఉన్న అనుకూల వసతులను మంత్రి భరత్ కు సుజయ్ తెలిపారు. గతంలో భూములు పొంది కాలయాపన చేస్తున్న యాజమాన్యాలను గుర్తించి వారితో కుదుర్చుకున ఒప్పందాలను రద్దు చేయాలని స్పష్టం చేశారు. పరిశ్రమలు స్థాపించకుండా విలువైన పారిశ్రామిక వాడను నిర్వీర్యం చేస్తున్నారని సదరు యాజమాన్యాలను సహించవద్దని మంత్రికి తెలిపారు. అనేక మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు గ్రోత్ సెంటర్ లో పరిశ్రమలు పెట్టేందుకు తనను సంప్రదిస్తున్నారని వారికి భూములు ఇవ్వాలని మంత్రి భరత్ ను సుజయ్ కోరారు. అతిత్వరలో విజయనగరం జిల్లాలో పర్యటించాలని ఆహ్వానించారు. సుజయ్ నాయన వినతి పత్రాన్ని మంత్రి టి జి భరత్ కి అందజేశారు. సుజయ్ కృష్ణ రంగారావు అభ్యర్థనపై మంత్రి సానుకూలంగా స్పందించారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్ తాజా పరిస్థితులపై సమగ్ర సమాచారం అందజేయాలని ఆదేశించారు. తమ అభ్యర్థనపై మంత్రి భరత్ ను కలిసి తమను ప్రోత్సహిస్తున్న సుజయ్ కృష్ణ రంగారావును పారిశ్రామిక వేత్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో బొబ్బిలి గ్రోత్ సెంటర్ అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 7,886 ఫారమ్ ఫాండ్స్ నిర్మాణాలు లక్ష్యం



**రామభద్రపురం, జూన్ 3(మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ ఏడాది 7856 ఫారం ఫాండ్స్ నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా పెట్టుకొన్నామని ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రమామణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ జూన్నెలలోగా 3,822 ఫారం ఫాండ్స్ పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని.. తెలిపారు. అలాగే బంచ్ డ్రెంచెలు, కింగ్ ట్రెంతల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఈ సీజన్లో హార్టికల్చర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ఈ వర్షాకాలంలో ఎక్కువగా మొక్కలు నాటడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి వేతనదారునికి రూ.907లు కనీస వేతనం అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని. అన్నాడు. నేతనదారుల డిమాండ్ బట్టి పనులు మంజూరు చేస్తున్నామని అన్నారు. అలాగే వేతనకారుల బిల్లులు కూడా సకాలంలో చెల్లించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. అంతకుముందు ఆమె మామిడివలస, మిర్తివలస గ్రామాల్లో ఉపాధి పనులు పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రత్నం కూడా పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ
# విజయవంతం చేద్దాం



**బొబ్బిలి, జూన్ 03: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం లో జూన్ 4 వ తేదీ బుధవారం వెన్ను పోటు దినం నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీలు, అసెంబ్లీ కమిటీలు, మండల కమిటీలు, ఎంపీపీలు,వైస్ ఎంపిలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు,కౌన్సిలర్ల, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు,సోషల్ మీడియా మిత్రులు, గ్రామ స్థాయి నాయకులు నిరసన ర్యాలీల్లో కీలకంగా పాల్గొనాలని శంభంగి కోరారు.

**ర్యాలీ జరిగే రూట్ మ్యాప్ ఇలా:** బొబ్బిలి పట్టణంలో జూన్ 04 బుధవారం ఉదయం 9:00 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ ప్రారంభించి ఎస్బిఐ రోడ్డు నుంచి కృష్ణ టాకీస్ మీదుగా తాండ్ర పాపారాయుడు విగ్రహం పక్క నుంచి స్టైల్ బజార్ రోడ్డులో వెళ్లి అలా బొబ్బిలి బలిజిపేట మెయిన్ రోడ్డు మీదుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని వైసీపీ శ్రేణులంతా తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు అనగా (జూన్ 4 న) నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీని జయప్రదం చేయడంలో భాగంగా బొబ్బిలి నియోజకవర్గం లో నాలుగు మండలాల గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్క హామీ కూడా అమలు పరచక చేసిన వాగ్దానాల మరిచి ప్రజలకు వెన్నుపోటు పొడవడం జరిగిందని దీన్ని ప్రజలలోకి పెద్దఎత్తున తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు



**రామభద్రపురం, జూన్ 3, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఒక మైనర్ బాలికను ఫేస్బుక్లో వేధించినందుకు పోక్సో కేసు నమోదు చేసినట్లు బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. స్థానిక పోలీసులు స్టేషన్లో మంగళవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ మెరకముడిదాం మండలం బుదరాయవలస గ్రామానికి చెందిన ఒక యువకుడు ఒడిషాలో ఐటీఐ చదువుతున్నాడు.. అతను మండల కేంద్రంలో ఉన్న 15 సంవత్సరాల అమ్మాయికి ఫేస్బుక్లో ఫేక్ అకౌంట్ క్రియేట్చేసి ఇన్స్టాగ్రామ్లో ఒక బాలిక ఫోటో ఉన్నట్టు క్రియేట్ చేశాడు. దానికి ఫ్రెండ్ రిక్వస్ట్ పెట్టి ఆ అమ్మాయికి సంబంధించి ఫోటోస్ను న్యూడ్గా చిత్రీకరించి బ్యాక్ మెయిల్ చేశాడు. ముందుగా ఒక రూ.500లు పంపాలని రిక్వస్ట్ సి తరువాత రూ. 8వేలు డిమాండ్ చేశాడు. చా నికి అమ్మాయి ససేమిరా అనడంతో ఈ న్యూడ్ ఫోటోలు వైరల్ చేస్తానని బెదిరించాడు. అయినప్పటికీ అమ్మాయి లొంగకుండా ఇంటి పెద్దలకు చెప్పడంతో వారు గత నెల 2వ తేదీన రామ భద్రపురం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ సైబర్ క్రైంను విచారణ చేయడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు, డిజిటల్ టెక్నిక్స్ ఉపయోగించి నిందితుడిని తక్కువ సమయంలోనే పట్టుకున్నారు. మంగళవారం అతనిని అరెస్టు చేసి సాలూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు, గృహిణులు సోషల్ మీడియాకు ఆకర్షితులు కావొద్దని, ముఖ్యంగా వ్యక్తిగత సమాచారం ప్రొఫైల్లో పెట్టవద్దని సూచించారు. చాలా మంది కేటుగాళ్లు అమ్మాయిలను వలలో వేసి మోసం చేయడానికి ఎన్నో యాప్లను వాడుకుంటున్నారని. దీనిపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతే కాకుండా ఇటువంటి మోసాలకు పాల్పడిన వారిపై 1930కు గానీ, పోలీసు స్టేషన్లోగానీ ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కేసును అతి కొద్దిరోజుల్లో వేధించినందుకు బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ వెలముల ప్రసాదరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలి: సిఐటియు



**బొబ్బిలి, జూన్ 03: మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన నిర్వాహకులు కు కనీస వేతనం 10 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు కోరారు. పట్టణంలోని మంగళవారం మధ్యాహ్నం భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రమాద భీమా సౌకర్యం కల్పించి యూనిఫాం ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకొర డబ్బులు ఇచ్చి నాణ్యమైన పౌష్టికాహారం ఎలా వస్తుందని ప్రశ్నించారు. కనీస వేతనాలు ఇచ్చి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ 20 పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు మార్పుకు, లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయాలని కోరుతూ జూలై9న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.గోపాలం, ఎండిఎం నాయకులు రామలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ, రాములమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు మార్పుకు, లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయాలని కోరుతూ జూలై9న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.గోపాలం, ఎండిఎం నాయకులు రామలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ, రాములమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై
## రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు వెల్లడించాలి




**బొబ్బిలి, జూన్, 03: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల జాబితా ఇప్పటికే ప్రచురణ అయ్యిందని, అవసరమైన చోట పోలింగ్ కేంద్రాల క్రమ బద్ధీకరణ, ఓటరు జాబితా సరళీకరణ, నిరంతర ఓటర్ల నమోదు ప్రక్రియ, తొలగింపు, మార్పులు, బదిలీలు, వాటి మీద రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు వెల్లడించాలని ఆర్డీవో మరియు నియోజకవర్గ ఎన్నికల అధికారి నెం.14 రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి ఆర్డీవో కార్యాలయం మంగళవారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా లో తప్పులు లేకుండా ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర ఎన్నికల అంశములపై చర్చించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గౌరి శంకర్రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోలో ఆకస్మిక తనిఖీలు

**- అదనపు నిల్వలు ఉండడంతో డీలర్ పై కేసు నమోదు**



**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎ. కొత్తపల్లి రేషన్ డిపోలో విజిలెన్స్ ఎస్ ఐ కుమార్ తో కూడిన బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డిపోలో నిల్వ ఉండాల్సిన సరుకులు కంటే 764 కేజీలు బియ్యం, 25 ప్యాకెట్లు పంచదార అధికంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ రేషన్ డిపో ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేఎం.పాలెం రేషన్ డీలర్ పి. నాగమణిపై 6ఎ కేసు నమోదు. చేసినట్లు సివిల్ సప్లై ఉప తహశీల్దారు జి. సాయిబాబా తెలిపారు. ఈ డిపో డీలర్ శంకర్రావుపై గతంలో 6ఎ కేసు నమోదు కావడంతో కె.ఎం. పాలెం డీలర్ నాగమణికి ఈ డిపో అదనపు బాధ్యతలు అప్పగించామని, ఆమె సైతం అక్రమాలకు పాల్పడడంతో కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ మేరకు ఎ.కొత్తపల్లి డిపో ఇన్చార్జిగా చిననందిపల్లి డీలర్ రొంగలి రామలక్ష్మిని, కేయం. పాలెం డిపో ఇన్చార్జిగా దేవరాపల్లి-3 డీలర్ వెత్సా జోగురాజుకి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.

# ఘనంగా సన్యాసమ్మ ఒడ్డు పండుగ



**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని గ్రామ దేవత శ్రీ సన్యాసమ్మ అమ్మవారి ఒడ్డు పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది జూన్ మొదటి మంగళవారం ఈ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల అమ్మవారి ఉత్సవ ఊరేగింపు రద్దయింది యధావిధిగా అమ్మవారికి భక్తులు తెల్లవారుజాము నుంచి పసుపు కుంకాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ సన్యాసమ్మ ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి లలితా నాయుడు దగ్గరుండి సౌకర్యాలను పర్యవేక్షించారు. కుబిరెడ్డి రాము, శిరీషా భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు

# మలేరియా పై అవగాహన సదస్సు




**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విధి నిర్వహణలో మా విధి ధర్మాలను పాటించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవడంలో పాటు ప్రతి ఒక్కరు దోమలు సంతృప్తి చేసే ప్రదేశాలను సమూలంగా నిర్మలిస్తామని అందుకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే పాటిస్తామని పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవడానికి సాయి శక్తుల చేస్తామని ప్రజలందరికీ దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తామని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంతో మా వంతు పాత్ర పోషిస్తామని వైద్య ఆరోగ్యశాఖ పురోగ మనకి పాటుపడడమే కాక ప్రజా అభివృద్ధికి వైద్యాధిక సేవలో అందించ గలమని చేయవచ్చు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావ్య హెచ్ ఎస్ ఎస్ రావు హెచ్ ఏ అప్పలకొండ ఆశ సూర్యలక్ష్మి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏడాదిలోనే

# 70% హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం




**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసిపి పార్టీ డ్రామాలు ఆడుతున్నదని, వైసీపీ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయకుండా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే 70% హామీలను అమలు చేసిందని, ఐదేళ్లలో 85% హామీలను అప్పటి ప్రభుత్వం ఎగనామం పెట్టిందని, జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నారని,ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలు తో వెన్నుపోటు పొడిచారని, ఆస్తి కోసం తల్లిని మరియు చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారని, గత ఐదేళ్ల పాలనలో 85% హామీలను ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, అగ్గిపానం నిషేధమని మాట చెప్పి విషపూరిత మద్యం ను పేదలకు అందజేశారని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని పేరు చెప్పి వెన్నుపోటు పొడిచారని, అన్నా క్యాంటీన్ రద్దుచేసి పేదలకు మరియు కార్మికులకు వెన్నుపోటు పొడిచారని, బీసీ, ఎస్సీ, ఎస్టి,మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారని, కూటమి పాలనలో మొదటి నెలలోనే పింఛను నాలుగువేలకి పెంచి అమలు చేశారని, నెలకు 2720 కోట్లు అదేవిధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారని, దీపం పథకం క్రింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, ఇప్పటికీ కోటి సిలిండర్లు ఇచ్చారని, ఈ పథకం కోసం ఏడాదికి 2684 కోట్లు ఖర్చు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారని, ఇప్పటికీ 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు బాగు చేశారని,మళ్లీ వర్షాలు వచ్చి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నారని ఇది నిరంతర ప్రక్రియ అని, మృత్యు కార్లు ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశారని, మృత్తికారుల సేవలో పథకం ద్వారా 20వేల ఆర్థిక సాయం కింద 259 కోట్ల రూపాయలు ఇప్పటికే అందజేశారని, 203 అన్నా క్యాంటీన్లు తెరిచి పేద వాళ్లు కడుపు నింపుతున్నారని, 21 దేవాలయాల్లో నిత్యం అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, చెత్త పన్నును రద్దు చేశారని, గత ప్రభుత్వం పన్ను వేసింది గాని 83 లక్షల టన్నుల చెత్తను తీయలేదని, ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టినా 1674 కోట్లు విడుదల చేశారని, కూటమి ప్రభుత్వంలో 990 కోట్లు పంచాయతీలకు కేటాయించారని, 4500 కోట్లతో గ్రామాలలో 30 వేల పనులకు శ్రీకారం చుట్టారని, 94 కేంద్ర ప్రయోజీత పథకాలలో 73 పథకాలను పునరుద్ధించారని, 2025 26 బడ్జెట్లో బీసీల కోసం 47,456 కోట్లు కేటాయించారని, నాయి బ్రాహ్మణుల వేతనాలు 25వేలకు పెంచారని, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసారని, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారని, గీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించారని, స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 వేల కిలో వాట్లు గాను మొత్తం 98 వేల సబ్సిడీ అందిస్తున్నారని, అధికారంలోకి వచ్చే తొలి ఏడాదిలోనే 70% హామీలను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని, సంక్షేమం మరియు అభివృద్ధి సమపాలనలో చేయిస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడుని, అసలైన వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డిని, వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని, జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టి ప్రజలు అభివృద్ధి సంక్షేమ వైపు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ఎలమంచిలి మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లి నానాజీ మరియు ఆదిమూర్తి పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో పచ్చి రొట్ట విత్తనాలు సిద్ధం

**- మండల వ్యవసాయాధికారిణి ఎల్ వై కాంతమ్మ**



**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ఇరవై 20 రైతుసేవాకేంద్రాలుకు పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ తెలిపారు. జిలుగ - 6 క్వింటాలు, పిల్లిపెసర - 10 క్వింటాలు, జనుము - 24 క్వింటాలు, జనుము జిలుగ పిల్లిపెసర కలిపి ఉన్న - 6 క్వింటాలు చొప్పున రైతులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. పచ్చిరొట్ట విత్తనాలును ఎకరానికి 10 కేజిల వరుకు వేసుకొని 45 రోజులు వచ్చిన తర్వాత భూమి లో కలయ దున్నితే, భూమి సారవంతంగా తయారు అవుతుందన్నారు. అలాగే పచ్చిరొట్టవిత్తనాలుతో పాటు నవధాన్యాల విత్తనాలును 1కేజి లేదా 2 కేజిల విత్తనాలును కలిపి వేసుకొని 45 రోజులు వచ్చిన తర్వాత దున్నితే భూమి కిట్ చాలా చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. వివిధ పంటల వేర్లు భూమిలో వైవిధ్య రకాల సూక్ష్మ జీవులకు ఆశ్రయం కల్పించి పంటలకు ఉపయోగపడే వీటి సంతతిని అభివృద్ధి పరుస్తాయని తద్వారా ప్రధాన పంటకు కావలసిన స్థూల మరియు సూక్ష్మ పోషకాలను అందుబాటులోకి తీసుకువచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేట్టు చేస్తాయన్నారు. నవధాన్య పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగపడతాయన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్ ఉన్నారు

# దోమల నివారణపై అవగాహన ర్యాలీ




**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** దేవరాపల్లిలో మలేరియా మాసోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది.అనంతరం కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవలసిన చర్యలను ప్రజలకు వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైనేజీ పాటించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. దోమతెరలు వాడండి అని దాని వలన దోమలు నివారించవచ్చునని అన్నారు. దోమలను నియంత్రించండని - డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వనజ, సిహెచ్ఓ ఎం. ఆనంద్, హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడుపమ్మకు ప్రత్యేక పూజలు



**నక్కపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆలయం వద్ద సందడి చేశారు. మరికొందరు ఆలయ పరిసరాల్లో వంటలు తయా రు చేసుకుని భోజనాలు చేశారు. ఆలయంలో అమ్మవారికి మహిళా భక్తులు కుంకుమ పూజలు చేశారు. శ్రీ సూక్తం, దుర్గా సూక్తం, అష్టోత్తరశతనామార్చన పూజలు చేశారు. ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు గాజులు, పసుపు కొమ్ములు పంపిణీ చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు.

## ప్రభుత్వ స్థలంలో శాశ్వత కట్టడాలు తొలగించాలి



రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్: మండలంలో టి అర్జాపురం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన శాశ్వత కట్టడాలను తొలగించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎం భవాని ప్రసాద్ మంగళవారం తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. అర్జాపురం జంక్షన్ నుంచి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం( గోర్జ్ ) ఆక్రమించి ఈ గ్రామానికి చెందిన ఎర్రం శెట్టి రామునాయుడు అనే వ్యక్తి శాశ్వత భవనాలు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నాలుగేళ్ల క్రితం ఈ స్థలంలో పక్క భవనం నిర్మాణం చేయ ప్రయత్నించగా అనాడు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా నిర్మాణ పనులు నిలిపివేసేరని వివరించారు. తిరిగి మళ్లీ రాము నాయుడు నిర్మాణ పనులు ప్రారంభించినందున విచారణ జరిపి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆయన ఫిర్యాదులో తెలియజేశారు.

## ఎస్సీ నిధులను రద్దు చేసిన ఎస్సీ స్కీములను తిరిగి తీసుకువస్తా

### రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయకుమార్



నర్సీపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ను నర్సీపట్నం నియోజకవర్గ దళిత నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, ఛిట్ల చలపతి. సహదేవుడు నక్కపల్లి నూకరాజు. పలువురు దళిత నాయకులు స్వాగతం పలికారు. గత ప్రభుత్వంలో దళితులకు జరిగిన అన్యాయాలు చైర్మన్ కు వివరించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో దళిత రైతుల భూముల్లో బోర్లు వేయగా గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టి ఎస్సీ రైతులకు అన్యాయం చేసిందన్నారు. బోర్లు వేశారు కానీ విద్యుత్తు మోటార్లు వేయలేదని కక్ష సాధింపు చర్య గా దళితులకు అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు విద్యుత్తు మోటార్లు అమర్చాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన కార్లు ఇతర వాహనాలు రుణాలు చెల్లించుటలో అధిక వడ్డీలు వేశారని కరోనా రెండు సంవత్సరాలు ఎటువంటి వ్యాపార లావాదేవీలు జరగక తీవ్రంగా నష్టపోయామని వడ్డీ పూర్తిగా రద్దు చేసి రాయితీ గా వన్ టైం సెటిల్మెంటు అవకాశం కల్పించాలని కోరారు. ప్రస్తుతము ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలు యూనిట్లు చాలా తక్కువగా ఇచ్చారని వాటిని పెంచాలని. రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకులు అంగీకరించలేదని వాటిని కూడా ఒప్పించి దళిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్య. భూమి కొనుగోలు పథకం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం దారి మళ్లించిన ఎస్సీ నిధులను ఎస్సీ లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎంపీపీ కాలనీ, సెక్టర్-9లో గల ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 29 పథకాలను నిర్వీర్యం చేసిందని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నిధులు దారిమళ్ళాయని ఆరోపించారు. ఎస్సీ మాల యువత ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా లబ్ధి పొందాలని ఎదురుచూస్తున్నారన్నారు. మళ్లీ గత వైభవం తీసుకురావడానికి గతంలో మాదిరిగానే ఎస్సీ మాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో మాల యువతకు చేయూత ఇవ్వాలని ప్రణాళికలు రూపొందించాం అని వెల్లడించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల యువతకు రుణాలు అందించడంలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు జిల్లాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో మాల సామాజిక వర్గంను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన సలహాలు సూచనలను తీసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి ఫీజు రీయింబర్స్మెంట్ నేరుగా కాలేజీలకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్లు కొండ్రు మరిడయ్య, సబ్బవరపు గణేష్, విశాఖ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పద్మ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను సీఎం రమేష్‌కి తెలియపరిచారు



అచ్యుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:యలమంచిలి నియోజకవర్గ పరిధిలో రాంబిల్లి మండలం గోరపూడి గ్రామానికి చెందిన రైతులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ని, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు గారిని,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను ఎంపీకి విన్నవించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ గారు మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే చర్యలు మన ప్రభుత్వం ఏమాత్రం చేయబోవదని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు అండగా మన ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలం తాతబాబు, నెక్కల నర్సింగరావు, లాలం రవికుమార్, లాలం రమణ, గొల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు దివ్యాంగులకు ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు

### తాసిల్దార్ వెంకటరమణ



రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాలు మేరకు వృద్ధులకు దివ్యాంగులకు ఇళ్ల వద్దకే రేషన్ సరుకులును మంగళవారం అందజేశామని తాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. రేషన్ డిపోల లోనే సరుకులు పంపిణీ కార్యక్రమం ఆదివారం ప్రారంభించిన విషయం తెలిసిందన్నారు. అయితే వృద్ధులకు దివ్యాంగులకు ఇళ్ల వద్దకే సరుకులు డీలర్లు పట్టుకెళ్ళి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు మండలంలో డీలర్లకు ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలని తెలియజేశామన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలో అన్ని డిపోల పరిధిలో వృద్ధులకు దివ్యాంగులకు ఇళ్ల వద్దకే సరుకులను డీలర్లు పట్టుకెళ్లి ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా వృద్ధులు అనారోగ్యంగా ఉన్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత సమాచారం ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కూడా డీలర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి ఒక్క డీలర్ సేవా భావంతో వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరుకులు ఇవ్వాలని అదేశాలు ఇచ్చేమన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాటించాల్సిన జాగ్రత్తలపై శిక్షణ



రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్:: మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాటించాల్సిన జాగ్రత్తలపై సర్వ శిక్ష అభియాన్ డి ఆర్ పి శేషు కుమార్ మంగళవారం శిక్షణ ఇచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భోజనం తయారు, వడ్డించే సమయాలలో గరిటెలు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, వంటశాల, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులతో ఎటువంటి పనులు చేయించ రాదని హితవు పలికేరు వర్షాకాలంలో విద్యుత్ ఉపకరణాలను తడిచేత్తో తాకారాదని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

## బి.సి. టి కృషి విజ్ఞాన కేంద్రం, హరిపురం, రైతు సదస్సు



మునగపాక, జూన్ 4, మేజర్‌న్యూస్: మండలం లో వాడ్రాపల్లి సచివాలయంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి వ్యవసాయ అధికారి మోహన రావు ఖరీఫ్ కాలానికి రైతులకు వరి సాగు గురించి సూచనలు ఇచ్చారు, అలాగే పచ్చి రొట్టె ఎరువుల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారిణి జ్యోష్న వరి నాడు మడి యాజమాన్యం గురించి, పచ్చి రొట్టె ఎరువుల వల్ల ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ సహాయకులు కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ పథకాల గురించి అలాగే పి.ఎమ్.డి. ఎస్ విత్తనాలు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. బి.సి. టి కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బి శ్రీహరి రావు మట్టి యొక్క ఆరోగ్య పరిరక్షణ గురించి, సహజ ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు అలాగే పశు వైద్య శాస్త్రవేత్త డా విజయ రాజ్ఞి పశు గ్రాస సాగు గురించి, వానా కాలంలో పశువుల పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. అలాగే పశు గ్రాస సాగు లో యూరియా వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు, పశువుల గేత్తం ఉపయోగించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లవరం, నాగవరం మరియు వాడ్రపల్లి గ్రామ సర్పంచ్ లు కాంగ్రేగుల నూకరాజు, ఇందల హేమలత సింహాచలం నాయుడు, వి ఏ ఏ లు అమూల్య, తులసి, శ్వేత,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆశక్తిగా పాల్గొని శాస్త్రవేత్తల సలహాలు మరియు సూచనలు అందుకున్నారు.

## మధ్యాహ్న భోజన కుక్ కమ్ హెల్పర్స్



మునగపాక, జూన్ 3, మేజర్‌న్యూస్: మండలంలో నాగులపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణా కార్యక్రమ కు శిక్షకులు గా వర లక్ష్మి, శ్రీదేవి లు ఉండి చెప్పడం జరిగింది. జిల్లా ఎండిఎం అబ్బరెడ్డి గా బీరా. ప్రసాద్ రావు వచ్చి పరిశీలించడం జరిగింది..మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, హెల్పర్స్ అందరూ, శానిటేషన్ లో బాగంగా వండే టప్పుడు పరిశుభ్రత పాటించాలని, ఇంటి వంట లాగా ఉండే విధంగా గా చూడాలని మానవ సేవయే-మాధవ సేవ అని, విద్యార్థులకి ఎండిఎం ద్వారా సేవ అందించటం చాలా మంచి విషయం అని ఈ కార్యక్రమ నీ ఉద్దేశించి మండల విద్యా శాఖాధికారి వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంనకి పాల్గొన్న 49 పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో లతో ఎంఈఓ, వేణుగోపాలరావు,బుద్ధ.శివ నాయుడు. వంటల పోటీలు పెట్టడం జరిగింది. మొదటి స్థానంనాగాలపల్లి, రెండవ స్థానం,తోటాడ, మూడవ స్థానం,ఎంపీపీఎస్ మునగపాక లు గెలిచారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు అచ్యుత కృష్ణ, సత్తిబాబు, గోవింద, నూకేశ్వరరావు, క్ర.లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## పీడ విరగడయింది ఏడాది-సుపరిపాలన మొదలై ఏడాది

మునగపాక, జూన్ 3, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక నందీశ్వర కళా ప్రాంగణం నందు బుధవారం పీడ విరగడయింది ఏడాది-సుపరిపాలన అందించి ఏడాది అను కార్యక్రమంలో ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొంటారని, మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరుశురాం తెలిపారు, ఈ ఆనంద ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, తప్పెటగుళ్ళు, కోలాటాలతో నిర్వహిస్తారని ఈ కార్యక్రమమునకు మండలంలో గల టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని టెక్కలి పరశురాం తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో లాభాలు

### ఏపీ సీఎన్ఎస్ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యన్నారాయణ



**కోటబొమ్మాళి, జూన్ 3, మేజర్‌న్యూస్:** రైతులు రసాయనిక ఎరువులు, అధిక పెట్టుబడులు లేకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా నిరంతరం లాభాలను పొందవచ్చునని (ఏటీఎం) ఏపీ సీఎన్ఎస్ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ పూజారి సత్యన్నారాయణ అన్నారు. మంగళవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో పూజారి శైలజ, కొత్తమ్మతల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో సత్యప్రియలకు సంబందించిన 50 సెంట్లు సాగుభూమిలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. రైతులు ఏక కాలంలో ఏడు పంటలు వేసే సౌకర్యం ఉంటుందని అందుకు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే తక్కువ పెట్టుబడుతో ఎక్కువ లాభం పొందవచ్చునన్నారు. 46 రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు వలన భూమి సారవంతం పెరిగి భూతాపాన్ని కాపాడి రైతుకు ఆదాయాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ఎన్ఎఫ్ఏలు శ్రీనివాస్, శివాజీలు జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

## వరి విత్తనాలు పంపిణీకి సిద్ధం

### జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి



**కోటబొమ్మాళి, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఈ ఖరీఫులో వరి సాగు చేసే రైతులకు జిల్లాలో అన్ని రైతు సేవా కేంద్రాలలో 38వేల క్వింటాల వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె. త్రినాధస్వామి అన్నారు. ఆయన మంగళవారం మండలం నిమ్మాడ రైతు సేవా కేంద్రంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్‌తో కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ ఖరీఫులో రైతులకు విత్తనాలకు, ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో ఇప్పటికే 38వేల క్వింటాల వరి విత్తనాలు, 9వేల మెట్రిక్ టన్నుల యూరియ, డీఏపీలను అందుబాటులో ఉంచామని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్పీ కింజరాపు ప్రభాకర్, టెక్కలి ఏడీఏ బి.వి. తిరుమలరావు, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, ఎంపీటీసీ పట్ట సింహాచలం, చౌదరి బాజ్జి, రైతులు పాల్గొన్నారు.

## ఎండిఎం వర్కర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



**నరసన్నపేట, జూన్ 3, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు మేరకు మంగళవారం నరసన్నపేట మండలం లోని మధ్యాహ్న భోజన పథకం వంట వారికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి-2,పేడాడ దాలినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పరిశుభ్రత కూడిన, రుచికరమైన భోజనం తయారీ, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్, ఎస్ ఎం సి సభ్యులు, ప్రజా ప్రతినిధులు పట్ల ప్రవర్తించు తీరు గురించి, కిచెన్ గార్డెన్ పెంపకం ప్రాముఖ్యత, మొదలగు విషయాలు పై శిక్షణ ఇవ్వడ మైనది.ఈ కార్యక్రమానికి రొట్టవలస ఎండిఎం కుక్ శ్రీమతి సుశీల రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి యు.శాంతరావు, సి ఆర్ ఎమ్ టి లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమం గాలికి వదిలి ఆటవిక రాజ్యమేలుతోంది

### వైసీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి




**పలాస, జూన్ 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం సంక్షేమం గాలికి వదిలి ఆటవిక రాజ్యమేలుతోందని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి ఆరోపించారు.కాశీబుగ్గ వైస్సార్ కూడలి వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు జరగనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమం కోసం ఏర్పాట్లును స్థానిక వైసీపీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం గత వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన ఎన్నో లేనిపోని అబద్దాలను ప్రచారం చేసారని మండిపడ్డారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన పథకాలు కంటే సంపద సృష్టించి ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటామని, అమలుకు సాధ్యం కాని హామీలతో సూపర్ 6 పధకాలు అంటూ ప్రజలను మభ్యపెట్టి గద్దినెక్కిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏడాది కాలం అవుతున్నా గాని కూటమి నాయకులు వారి బాధ్యతను మరిచిపోయి ప్రజల తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు పైన దాడులు చేస్తూ,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తూ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తుందని దుయ్యబట్టారు.ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి మొద్దునిద్ర నటిస్తున్న కూటమి ప్రభుత్వంకు తన బాధ్యతలను గుర్తు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా "వెన్నుపోటు దినం" కార్యక్రమం కోసం పిలుపునిచ్చారని అన్నారు.కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గం వైస్సార్సీపీ శ్రేణులు మరియు ప్రజలను మమేకం చేస్తూ పలాస-కాశీబుగ్గ పట్టణంలో "వెన్నుపోటు దినం" ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు.గోపీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా సెక్రెటరీ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ బోర.కృష్ణారావు(బుజ్జి), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం మునిసిపల్ విభాగం అధ్యక్షులు మరియు మునిసిపల్ విప్ కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు 20వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి.ఆనందరావు,12వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పోతనపల్లి.హరిప్రసాద్, 8వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక.అజయ్, 3వ వార్డు కౌన్సిలర్ సవర.సోమేశ్వరరావు, మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు బమ్మిడి.సంతోష్, 10వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శర్వాణ రవి,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 24వ వార్డు ఇంచార్జ్ నర్తు వెంకటరమణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బమ్మిడి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిలు తనిఖీ నిర్వహించిన పోలీసులు



**నరసన్నపేట, జూన్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని లాడ్జిలను మంగళవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించిన పోలీసులు. ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్య ంలో తౌలుత లాడ్జిల రికార్డులను పరిశీలించారు. విజిటర్ మానిటరింగ్ సిస్టం (లాడ్జిలో దిగే వారి యొక్క వివరాలు యాప్ లో నమోదు) నిర్వహణపై లాడ్జి సిబ్బందికి అవగాహన కల్పించారు. లాడ్జిల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తతో వ్యవహరించాలని ఎస్ఐ సూచించారు. ఈ తనిఖీలలో ఏ ఎస్ ఐ తులసినాయుడు పోలీసులు పాల్గొన్నారు.

## గిరిజనులు దోమతెరలు ఉపయోగించే విధంగా చైతన్యపరచాలి

### డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జ్యోతి



**రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్:** కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలలో ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు దోమతెరలు ఉపయోగించే నిజంగా చైతన్య పరచాలని నర్సీపట్నం డివిజన్ డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జ్యోతి ఆదేశించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో మలేరియా వ్యాధి అవకాశం ఉందన్నారు . ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రతి గిరిజనులు దోమతెరల మధ్యలోనే నిద్రపోయే విధంగా చైతన్య పరచాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలకు, చంటి పిల్లలు కు నిర్దేశించిన సమయంలో టీకాలు వేయించుకునే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు తక్కువగా వస్తున్నారని కారణం ఏమిటని వైద్యాధికారిణి లను ప్రశ్నించారు. డయాబెటిస్, బిపి రోగులు ఎఫ్ డి పి కార్యక్రమానికి హాజరై విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందికి తెలిపారు.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

### హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్ రావు



**కశింకోట, జూన్ 3, మేజర్‌న్యూస్:** కశింకోట మండలం బయ్యవరంలో హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన కార్యక్రమం సందర్భంగా పాలలో మెలికలు గురించి వివరించడం జరిగింది. హెరిటేజ్ డైరీలో పాలపోసిన అందరికీ రైతుకి హెరిటేజ్ డైరీ పాడి రైతులకు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భాదరణ రైతులకు అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో కృత్రిమ గర్భాదరణ అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. హెరిటేజ్ డైరీ రీజనల్ జనరల్ పి. తులసి నాయుడు రైతులతో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలో కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడు రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు మరియు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినీకి అందజేస్తుందని చెప్పారు.హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు మరియు మేనేజర్ ఆర్. వై. నాయుడు రైతులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు మరోపేరు చంద్రబాబు



**మెలియాపుట్టి, జూన్ 3, మేజర్‌న్యూస్:** వెన్నుపోటుకు మరోపేరు నారా చంద్రబాబు అని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహము కు ఆమె పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెన్నుపోటు దినము పోస్టర్ను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. జూన్ 4 బుధవారం ఉదయం 10 గంటలకు పాత పట్టణం పంచాయతీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రజల భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం అసమర్థత పాలనకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ నిరసన ర్యాలీలో నియోజకవర్గ ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణా ఈశ్వరి ఉదయ్, వైస్ ఎంపీపీ సవర ఆది నాయుడు, పోలాకి జై ముని రావ్, కరణం శశిభూషణ రెడ్డి, లింగాల సంజీవరావు మాస్టారు,అలికాన మాధవరావు, పరపటి యోగేశ్వర రెడ్డి, మణికంఠ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.రణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదు



**మెలియాపుట్టి, జూన్ 3, మేజర్‌న్యూస్:** గిరిజనుల పై ఆక్రమంగా సారా కేసులు బనాయిస్తే సహించేది లేదని,గిరిజన గ్రామాలలో నాటు సారా తయారీకి అమ్మ కాలుకు సంబంధంలేని గిరిజన యువకులు, గిరిజన మహిళలు లపై ఎక్సైజ్ పోలీసులు ఆక్రమ కేసులు బనాయిస్తున్నారని గిరిజన సంఘ నాయకులు సవర కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని చీపురుపల్లి గ్రామంలో గిరిజనులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు సవర కుమార్ మాట్లాడుతూ మెలియాపుట్టి , మందస,మండలాలలో భరణికోట, నేరడిలవ, పాత్రులవ, బాలేరు, ఆంపురం, పెంగువాడ,రింపి, నేల బొంతు, కొండలోగాం, పట్టు లోగాం, రామరాయి, చాపరాయి, గ్రామానికి చెందిన గిరిజనులపై నాటు సారా తయారు చేస్తున్నారని కారణంతో అన్యాయంగా, ఆక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. చదువుకున్న గిరిజన యువకులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో కూలి పనులు చేస్తున్న గిరిజన యువకులపై ఇతర రాష్ట్రాల్లో జీవన ఉపాధి కోసం వెళ్లి అక్కడ జీవనం ఉపాధి సాగిస్తున్న గిరిజనులపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ పోలీసులు అన్యాయంగా ఆక్రమంగా కేసులు బనాయించడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని మానిస్కంగా ఇబ్బంది పడుతున్నారని చెయ్యిని నేరానికి కష్టాలు అనుభవించి అధిక వడ్డీలు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అక్రమ కేసులు పెట్టడం వల్ల బెయిల్ కోసం ప్రైవేట్ న్యాయవాదులు ఆశ్రయించి డబ్బులు వెచ్చించాల్సి వస్తుందని వారాలు తరబడి బెయిల్ రాక జైల్లో గిరిజనులు ఉంటున్నారని కోర్టు వాయిదాల కోసం తరచూ వెళ్లాలంటే ప్రయాణలు ఖర్చులు ఎక్కువవుతున్నాయని వాపోయారు. తక్షణమే అధికారులు నాయకులు స్పందించాలని అన్నారు. ఎక్సైజ్ పోలీసుల వైఖరి మారకపోతే బాధితుల గిరిజన గ్రామాల్లో ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని అలాగే ఈ విషయంపై నేషనల్ ఎస్టీ కమిషన్ కు, మానవ హక్కుల కమిషన్ కు, ఫిర్యాదు చేస్తామని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర శ్రీరాములు, సవర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మోదకొండమ్మ జాతరలో సీఎం రమేష్ శాసనసభ్యులు బండారు



**వి మాడుగుల, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ దైవం అయినటువంటి మాడుగుల శ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు మాడుగుల శాసనసభ్యుల బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి మంగళవారం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ కు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీని సత్కరించారు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు . ఆలయంలో ప్రత్యేక కుంకుమ అభిషేక కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ అనకాపల్లి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు డీసీఎంఎస్ చైర్మన్ కోటిని బాలాజీ పాల్గొన్నారు పూజలు నిర్వహించారు ఉదయం నుండి భక్తులు వేలాది మంది భక్తులు చిటికెలభజన కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారు దగ్గరుండి అభిషేకాలు చేయించారు కమిటీ వారు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయం ముందు భాగంలో టెంట్లతో, భక్తులకు అవసరమయ్యే అనేక ఏర్పాట్లు చేశారు.

## బడి ఈడు దివ్యాంగలను గుర్తింపుకు సర్వే



**రావికమతం, జూన్ 3, మేజర్‌న్యూస్:** బడి ఇదు దివ్యాంగులు అందరూ చదువుకు దూరం కాకూడదని దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రత్యేక ఉపాధ్యాయుడు బి మహాలక్ష్మి నాయుడు తెలిపారు. మంగళవారం కొత్తకోట గ్రామంలో గ్రామ సచివాలయం, అంగన్వాడి తదితర ప్రాంతాలలో ఆయన 0 నుంచి 18 సంవత్సరాల దివ్యాంగుల సర్వే నిర్వహించారు. ఇప్పటికే ప్రభుత్వం వద్ద దివ్యాంగ విద్యార్థుల వివరాలు ఉన్నాయని తెలిపారు. కొంతమంది తల్లిదండ్రులు కు అవగాహన లేక దివ్యాంగ పిల్లలను బడికి దూరంగా ఉంచుతున్నప్పటికీ పెన్షన్లు పొందుతున్నారని గుర్తించి వారి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఇళ్ల వద్దే ఉంటున్న బడి ఈడు దివ్యాంగులు 12 మందిని తాజా గా గుర్తించమన్నారు వీరి వయసు ఆధారంగా పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**పాయకరావుపేట, జూన్ 3, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట వై జంక్షన్ వద్ద వైసిపి నిరసన కార్యక్రమం వెన్నుపోటు దినం పోస్టర్‌ను జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ పాయకరావుపేట వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,జడ్పీటీసీ లంక సూర్యనారాయణ,ఉప సర్పంచ్ జగతా శ్రీను,ఇసరపు తాతారావు,ధనిశెట్టి బాబురావు,వైసిపి టౌన్ ప్రెసిడెంట్ ధనిశెట్టి మహేష్, కొనే పుత్రయ్య,సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, జొన్నకూటి సూరిబాబు,పిరది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన డిఆర్పి లకు శిక్షణ తరగతులు



**శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ ఉత్తర్వులు మేరకు అకాడమిక్ క్యాలెండర్, టీచర్ హ్యాండ్ బుక్ , అసెస్మెంట్ బుక్స్ లోని మార్పులపై అవగాహన కల్పించేందుకు , జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్జెక్టు నుండి 24 మంది డిఆర్పి లను ఎంపిక చేసి , శ్రీకాకుళం గవర్నమెంట్ హై స్కూల్ కేంద్రంగా నిర్వహిస్తున్న డిఆర్పీల శిక్షణా తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుమల చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న విద్యా సంవత్సరంలో మారనున్న అకాడమిక్ అంశాలపై హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులందరూ కూడా పూర్తి అవగాహనతో ఉండాలని... టీచర్ హ్యాండ్ బుక్ , అసెస్మెంట్ బుక్ , కరికులంలోని మార్పులపై అవగాహన పొంది శిక్షణా తరగతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ మరియు ఉప విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఆర్ విజయ్ కుమారి , టెక్కలి పలాస ఉప విద్యాశాఖ అధికారి పి విలియం గ, డిసిఇబి సెక్రెటరీ రాజేంద్రప్రసాద్ , డైట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఏ గౌరీ శంకర్ , స్టేట్ అబ్జర్వర్ గిరిజా శంకర్ , డైట్ వోమ్మరవల్లి అధ్యాపకులు, ఎస్ఆర్పీలు తో పాటు 160 మంది డి ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఫార్మా సిటీలో స్థలం మార్చిన గ్రావెల్ దొంగలు



**పరవాడ, జూన్ 3, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మాసిటీలో అక్రమ గ్రావెల్ దందా జరుగుతున్న సంబంధిత అధికారులకు కనిపించడం లేదు. దర్జాగా గ్రావెల్ దొంగలు అనుమతులు ఒకచోట తవ్వేది ఒకచోట అంటూ అక్రమముగా భారీ డంపర్లు (లారీ)తో గ్రావెల్ తరలిస్తున్న పట్టించుకోని అధికారుల తీరు పై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఫార్మాసిటీలో ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటిలో గ్రావెల్



దొంగతనాలు ఎలా చేయాలి వీటిలో ఎవరెవరిని మేనేజ్ చేయాలి అనే విషయాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ను ఒక పరిశ్రమలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులను ఆహ్వానించి వారి త్రవ్వకాలకు అడ్డు రాకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే రెవెన్యూ, మైనింగ్ ,పోలీస్ ,పరిశ్రమలు, ఏపీఐఐసీ అధికారులు, సిబ్బందిని మేనేజ్ చేసిన గ్రావెల్ దొంగలు ఈసారి ఏకంగా మీడియా ప్రతినిదులు ను మేనేజ్ చేసేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత కొంతకాలంగా ఫార్మాసిటీ పరిసర ప్రాంతాల్లో భారీ అక్రమాలకు పాల్పడుతున్న గ్రావెల్ దొంగల విషయం బయట పడేసరికి మరింత జాగ్రత్తలు తీసుకొని గ్రావిల్ దొంగతనాలు చేయాలని సమావేశంలో పాల్గొన్న వారందరూ నిర్ణయించుకున్నారు. దీనికి కొందరు తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారట. అక్రమ గ్రావిల్ తవ్వకాలతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు నష్టపోతున్న సంబంధిత శాఖల అధికారులు మాత్రం అప్పట్టించుకో పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కనుసంజ్ఞలలో తరలిపోతున్న 'అకేషియా' కలప



**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** యలమంచిలి శివారు పెదపల్లి రిజర్వ్ ఫారెస్ట్ నుంచి అక్రమంగా డి.రాముకు అనే వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ అతనికి చెందిన AP39Y 2775 అను బొలెరో వాహనంపై ప్రతి నిత్యం సంబందిత అధికారులకు మాములు ఇచ్చి అనధికారకంగా ప్రాకృతిక అటవీ సంపదనను దోచుకుంటూ కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే విషయమై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యంగానే ఉంది.ఇకనైనా అటవీశాఖ అధికారులు మామూల్లు మత్తు వదిలి పర్యావరణాన్ని, అటవీ సంపదనకు రక్షణ కల్పించి అటవీ ప్రాంతంలో తగు భద్రతా చర్యలు తీసుకుని,అటవీ శాఖా మంత్రిగా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చాలంటూ స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి

### సిఐటియు ఆర్ రాము



**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులు చేస్తున్న హరిపాలెం ఉపాధి శ్రామికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ గత నెల 15వ తేదీన ఆర్థిక కమిటీకి ప్రతిపాదన పంపింది కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి నిధులు ఈ సంవత్సరం 85600 కోట్లు విడుదల చేసిందని ఈ బడ్జెట్ ఉపాధి శ్రామికులకు అతి తక్కువ కేటాయింపులు చేసిందని దీనివలన దేశంలో 5.89 కోట్ల కుటుంబాలు మాత్రమే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నాయని రాబోయే ఐదు సంవత్సరాలకు ఐదు లక్షల ఇరవై మూడు వేల లక్షల కోట్లు బడ్జెట్ పెంచాలని ప్రతిపాదనలు చేసింది కాబట్టి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు పెంచాలని, 15 రోజులకు ఒకసారి వేతన ఇవ్వాలని, బకాయి పడ్డ 8 వారాల డబ్బులు వెంటనే ఇచ్చి పే స్లిప్పులు, టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు, పనిముట్లు తట్టా ,పార, గుణపం పంపిణీ చేయాలని, సమ్మర్ అలవన్స్ , ప్రమాదం జరిగితే ఉచిత వైద్యం అందించి మరణిస్తే 25 లక్షలు ఇవ్వాలని పనులు అందరికీ కల్పించాలని 200 రోజులు పని 600 కూలి ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఉద్యమ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

### జనరల్ మేనేజర్ జి. ఎం. శ్రీధర్



**శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్:** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఉద్యమ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు జూన్, 6వ తేది శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి. ఎం. శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలనుండి జిల్లా పరిశ్రమల కేంద్రం, శ్రీకాకుళం లో ఏర్పాటు చేయడమైనది. ఉదయం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. అలాగే అవగాహనా సదస్సులో పాల్గొన్నవారికి మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అందరూ. వినియోగించుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## రేపు నియోజవర్గంలో వెన్నుపోటు ర్యాలీ జయప్రదం చేయండి



**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** మంగళవారం ఎలమంచిలి పార్టీ కార్యాలయం నందు అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు చోడవరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ , ఎలమంచిలి మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సమన్వయకర్త యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) ప్రెస్ మీట్ ఏర్పాటుచేశారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేపు అనగా 4/6/2025 బుధవారం నాటికి సంవత్సరం పూర్తవుతున్న ఎన్నికల హామీల లో భాగంగా ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేయకపోవడంపై ప్రభుత్వంపై ప్రజల తరఫున నిరసన తెలియజేయుటకై వెన్నుపోటు అనే కార్యక్రమాన్ని రేపు ఉదయం 9:30 నిమిషాలకు ఎలమంచిలి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం నందు వినతి పత్రం అందజేయనున్నాము అని కావున ఈ కార్యక్రమంలో యలమంచి నియోజకవర్గం 4 మండలాల ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు వారితోపాటు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజవర్గ వైఎస్ఆర్ పార్టీ యూత్ అధ్యక్షులు సింహాద్రి బుజ్జి బెజవాడ నాగేశ్వరరావు వైస్ చైర్మన్, ఆరేపు గుప్తా వైస్ చైర్మన్, జెడ్పిటిసి రాము సంధ్యారాణి, అచ్చుతాపురం మండల పార్టీ ప్రెసిడెంట్ మరియు దుప్పుతురు సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు మామిడివాడ మాజీ సర్పంచ్ సత్యనారాయణ మరియు ఇతరులు పాల్గొన్నారు..

## యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు



**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** పూడిమడక గ్రామం హార్బర్ లొకేషన్లో అనకాపల్లి మత్స్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన "యోగాంధ్ర - 2025" కార్యక్రమంలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడంతో ఎంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజరు కావాల్సి ఉంది అనివార్య కారణాల వల్ల కాన్సిల్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో యువకులు ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడిమడక తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు జనసేన నాయకులు మేరుగు ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ పోలవరపు పారునాయుడు, పెద్దూరు వార్డు మెంబర్ ఒరుపుల శంకర్ , పెద్దూరు జపాన్, జాలరిపాలెం పిల్లగోడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరుగు బాపునాయుడు మాట్లాడుతూ :- ఇది ప్రభుత్వ వ్యవస్థ ఏ మేరకు ప్రజల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుంటుందో చూపించే ఒక స్పష్టమైన నిదర్శనం. మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సంపద యోగ ం యోగా మన జీవనశైలిలో భాగం చేసుకుంటే, మనమే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి వర్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టిని యోగ వైభవంపై తీసుకురావడమే కాకుండా ఈ విజన్‌నే ఆధారంగా చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది అని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినవారందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ ప్రసాద్, ఏడి జాస్మిన్ మేడమ్ యోగ మాస్టర్ దొరమ్మ నాయుడు,రామిరెడ్డి సౌభాగ్య లక్ష్మీ అనేక మంది అధికారులు పాల్గొని ప్రజలకు మార్గనిర్దేశం చేశారు.

## యోగాంధ్రలో మత్సకారులు

**– పూడిమడక లో 1000 మంది మత్సకారులతో యోగా ప్రదర్శన– జిల్లా మత్స శాఖ అధికారి పి ప్రసాద్**



**అచ్చుతాపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర -2025 కార్యక్రమం లో భాగంగా అచ్యుతాపురం మండలం పూడిమడక ఫిషింగ్ హార్బర్ పార్క్ వద్ద జిల్లా ఆయుష్ శాఖ సహకారంతో జిల్లా మత్స్య శాఖ అధికారి పి. ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం 300 మంది మత్స్యకారులతో యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు దొర్రం నాయుడు, డాక్టర్ సౌభాగ్య లక్ష్మి లు కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు, బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి మత్సకారులందరితో చేయించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా మత్స్య శాఖ అధికారి పి ప్రసాద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టకంగా నిర్వహిస్తున్నదని తడునుగుణం ఈ రోజు 300 మంది మత్స్య కారులతో పూడిమడక నందు యోగేంద్ర నిర్వహించడం జరిగినదని , మత్సకారులు ప్రతి రోజు యోగ చేయడం వలన అనారోగ్య పరిస్థితులు తలెత్తవని మరియు ఉల్లాసంగా ఉంటారని అయన తెలిపారు. యోగా ప్రదర్శనలో కార్యక్రమంలో పతంజలి యోగ సమితి అధ్యక్షులు శ్సౌభాగ్యవతి, ఆయుష్ శాఖ అధికారి మెరుగ బాబు నాయుడు, పూడిమడక మాజీ సర్పంచ్ మేరుగ ప్రవీణ్ కుమార్, జనసేన అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు , మత్స శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత సాహిత్యం పాఠ్యాంశాలలో చేర్చాలి

**– అంబేద్కర్ చరిత్రను ప్రజలకు అందిస్తాం**

**– 50వేల పుస్తకాలు పంపిణీకి సిద్ధం**

**– ప్రజా వాగ్గేయకారుడు ఉదయభాస్కర్**



**దేవరాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** దేశ మూలవాసుల చరిత్ర అయిన దళిత సాహిత్యంను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రజా వాగ్గేయకారుడు ఆతవ ఉదయభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం దళిత సాహిత్యం 'గడుసు తుమ్మెదలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట చరిత్రను 2025లో 50 వేల పుస్తకాలను ప్రజలకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కులములు అన్ని కూలిపోయెను. మతములన్ని మాసిపోయిను. జ్ఞానం ఒక్కటే మిగిలిపోవునని అంబేద్కర్ ఆశయ సిద్ధి కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరవ తరగతి నుండి ఎం.ఏ వరకు అంబేద్కర్ చరిత్ర, దళిత సాహిత్యాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. దళిత సాహిత్య ముద్రణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కవులు, కళాకారులను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని ఉదయ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల ప్రతినిధులు కాటపల్లి అప్పారావు, సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, పోటేల చంటి, కంకడాల సన్నిబాబు, ఉల్లి శ్రీను, కాటపల్లి శ్రీను, బస్సు తేజ, కాటపల్లి చిన్నారావు, ఉల్లి దేముళ్లు, సాలపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన గొండు. శంకర్



**గార, జూన్ 3, మేజర్‌న్యూస్:** శ్రీకూర్మాంకు పూర్వ వైభవం తీసుకువస్తామని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. శ్రీకూర్మాం పుణ్యక్షేత్రం అమ్మవారి ఉత్సవాలలో భాగంగా స్థానిక గ్రౌండ్ లో గ్రామ ప్రజలు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగముగా శాసనసభ్యులు గొండు.శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచంలో శ్రీకూర్మాం దేవస్థానానికి ప్రాముఖ్యత ఉందని, ప్రభుత్వ సహకారంతో శ్రీకూర్మాం పుణ్య క్షేత్రానికి అన్ని విధాలుగా సహకారమందిస్తామని, యోగాంధ్రలో భాగంగా ఒక రోజుని ఇక్కడ నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కు కూడా సమాచారమందించామని, దానికి జిల్లా కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించటం హర్షణీయమన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని ఇదే గ్రౌండ్ లో నిర్వహిస్తే, గ్రౌండ్ కూడా మనకు అనుకూలంగా కార్యాచరణ జరుపుకుంటుందన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్నిస్తుందని, ఇందులో నన్ను కూడా బాగస్వామ్యుల్ని చేసిన కమిటీ సబ్యులకు ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కమిటీ సభ్యుల బృందం, గ్రామాధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా గోడి నరసింహచారి జన్మదినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సాధికారత కమిటీ బిసి తెలుగుదేశం పార్టీ కన్వీనర్, 38వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోడి నరసింహ చారి జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. 38వ వార్డులోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులు, వివిధ సంఘాల నేతలు భారీగా తరలివచ్చి గోడి నరసింహాచారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కేకు లను తీసుకువచ్చి ఆయన చే కట్ చేపించారు. అలాగే పుష్పగుచ్చాలు సాలువులతో నరసింహచారిని, ఆయన సతీమణి వార్డ్ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి దంపతులను సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గోడి నరసింహచారి మాట్లాడుతూ తనపై అభిమానంతో తరలివచ్చిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు, విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘాల ప్రతినిధులకు , కనకమహాలక్ష్మి చిల్లర వర్తక సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ప్రజలు చూపించిన , చూపిస్తున్న అభిమానాన్ని మరువలేనిదని.., నిరంతరం ప్రజాసేవకే తన జీవితం అంకితం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి



సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అయితే గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఇటీవల మేయర్ కూడా మారడం తో వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఎల్లప్పుడు తాను, తన శ్రీమతి వార్డ్ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి ఇరువురము ప్రజలకు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని నరసింహచారి కోరారు. ఈ కార్యక్రమంలో ముదపాక రవి, పెదపూడి బ్రహ్మజీ, ఈర్ని ప్రకాష్, పెదగాడ గోపి , ముదపాక వరహాలు, ఎన్ .శ్రీరాములు, కుప్పిలి మని భూషణ్, పక్కి కొండ బాబు, తాళబత్తుల మూర్తి, భూమిరెడ్డి కృష్ణ, పి చంద్రశేఖర్, ఎస్ కస్తూరి, సారిపల్లి జ్యోతి, వి. జ్ఞానలత, దేవి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఉల్లాసం

శాసన సభ్యులు గొండు. శంకర్




**శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం పెదగనగలవానిపేటలో యోగ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, గతంలో ఎన్నడూ లేనివిధంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమం అలవాటుగా మారిందని ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రజల ఆదరిస్తున్నారని తెలిపారు. యోగాంధ్రను ఒకవేడుకగా నిర్వహించటంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ చూపించిన చొరవతో సాధ్యమైందని, యోగా సాధకులు, యోగా గురువుల సాకారంతో యోగాంధ్ర విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమం అమలుకు సూచించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి మరియు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శాసనసభ్యులు శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, జిల్లా అటవీ శాఖ అధికారి, డిప్యూటీ కలెక్టర్, డిఆర్డిఎ, జడ్పీ సీఈవో, వైద్య ఆరోగ్య, జిల్లా పరిషత్, స్పోర్ట్స్, డిఆర్డిఎ, మెప్మా, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ,రెవెన్యూ ఇతర శాఖ అధికారులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో 80 మంది ఆదిత్య విద్యార్థుల ఎంపిక



**శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఇటీవల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ ఆదిత్య డిగ్రీ కళాశాల కో-ఎడ్ క్యాంపస్ విద్యార్థులు 60 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్ వి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఒక్క టిసిఎస్ లో వివిధ విభాగాలకు శ్రీకాకుళం డిగ్రీ కళాశాలల నుండి మొత్తం 150 మంది ఎంపికైనట్లు ఇది శ్రీకాకుళం డిగ్రీ కళాశాలల చరిత్రలోనే అత్యుత్తమ రికార్డు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ శ్రీమతి సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంటర్వ్యూలకు మారుపేరుగా మారిందని ఆదిత్య డిగ్రీ కళాశాలలలో ఈ విద్యా సంవత్సరం ఇప్పటివరకు 17,140 ఉద్యోగాలతో అత్యుత్తమ రికార్డు నెలకొల్పామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలలో అత్యధిక ఉద్యోగాలు సాధించిన సంస్థగా నిలిచిందని తెలిపారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ టిసిఎస్ సాఫ్ట్ వేర్ లాంటి ప్రముఖ కంపెనీలకు 60 మంది విద్యార్థులు ఒక బ్యాచ్ నుండే ఎంపిక అవడం హర్షణీయమని తెలిపారు. తమ ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఇప్పటివరకు 767 ఉద్యోగాలు సాధించి ముందంజలో నిలిచారని తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ డా.యన్.శేషారెడ్డి, డైరెక్టర్, బి.యస్.చక్రవర్తి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## భీమిలి నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీకే నన్ను జగన్ పంపించారు

మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)




**భీమునిపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్:** భీమిలి నుంచి వై కా పా అభ్యర్థిగా పోటీకే జగన్ తనని భీమిలికి పంపారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో భీమిలి నియోజవర్గం నుంచి పోటీ చేస్తానని భీమిలి నియోజవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు అన్నారు. భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను అధ్యక్షతన మంగళవారం ఏం. ఎస్. ఆర్. ఫంక్షన్ హాల్లో భీమిలి మండల పార్టీ కార్యకర్తల సమావేశం ఏం. పి. పి. దంతులూరి వాసురాజు ఆధ్వర్యంలో జరిగింది. మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అందరూ సమిష్టి కృషితో భీమిలి లో తిరిగి 95 వేలు మెజార్టీతో వైకాపా ను గెలిపించి జగన్మోహన్ రెడ్డి కానుక గా ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో మన పార్టీ ఘోర పరాజయానికి కారణం సంక్షేమ పథకాలకు పార్టీ గ్రామస్థాయి నాయకులను దూరంగా ఉంచడమేనని మజ్జి శ్రీను చెప్పారు. పార్టీపరంగా ఇకపై నాయకుల ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని చెప్పారు. పార్టీని వదిలి వెళ్ళిపోయిన వ్యక్తి కోసం మాట్లాడుకోవడం అనవసరమన్నారు. భీమిలి మండల పార్టీ లో జరిగిన పొరపాట్లు సరిదిద్ది సమర్థవంతమైన వ్యక్తులతో పార్టీని ప్రతిష్టం చేయడం దేయంగా పని చేద్దాం అన్నారు. టిడిపి కూటమి పాలనపై ప్రజలు ఏడాదిలో విసిగేత్తారని, ఇప్పుడు కూడా భార్య చనిపోతే భర్తకు, భర్త చనిపోతే భార్యకు పింఛను మంజూరు చేసే దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. మోస పూరితమైన హామీలతో గెలుపొందిన టిడిపి ఏడాదిలో సాధించింది ఏమీ లేదని అందుకే జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటిస్తున్నమని చెప్పారు. పార్టీలో సీనియర్లు వాసురాజు, పెద్ద బాబు సలహాలపై పార్టీపరమైన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. భీమిలి ఏం. పి. పి. వాసురాజు మాట్లాడుతూ పార్టీ పరంగా గ్రూపులు చేసి పార్టీని భ్రష్టపట్టించారని చెప్పారు. పార్టీ పరిశీలకులు, రాష్ట్ర వై కా పా వాలంటీరల అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జరిగే వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయాలన్నారు. కోరాడ వెంకటరావు, భీమిలి వైస్ ఏం. పి. పి. బోని బంగారు నాయుడు, దాట్ల పెదబాబు , అక్రమాని రామనాయుడు, కార్పొరేటర్ కొండబాబు, పొట్నూరు చంద్రశేఖర్ , జగ్గుపల్లి ప్రసాద్, అల్లిపల్లి నర్సింగరావు, శిల్లా కరుణాకర్ రెడ్డి, అక్రమాని అప్పలనాయుడు, ఎల్లమంచిలి సూర్యనారాయణ, సరగడ రఘు నాథరెడ్డి, బొడ్డు దుర్గా రావు, పొట్టి రమణ, కె. పి. సత్యనారాయణ, వెంపాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గ కార్యకర్త మజ్జి శ్రీను ను వాసు రాజు, గాడు శ్రీను గజమాలతో సత్కరించారు. గాడు శ్రీను మరల మండల పార్టీ అధ్యక్షులు గా మజ్జి శ్రీను ప్రకటించారు. అనంతరం బుధవారం జరగబోవు వెన్నుపోటు పోస్టర్ను ఆవిష్కరించారు.

## కిమిడి నాగార్జునను సన్మానించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 3, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు కమిటీ నాగార్జున మంగళవారం ఎల్కోట మండల కేంద్రంలో గల ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా ఆమె అతనికి ఘన స్వాగతం పలికి పసుపు కూర్చే సాల్వతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కిమిడి నాగార్జున పార్టీకి చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా క్రిమిన నాగార్జున గారు జూన్ 8 వ విజయనగరం జిల్లా నూతన డీసీసీబీ చైర్మన్ గా ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులను ఆహ్వానించారు.

## శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు యోగ పోటీలు



**డుంబ్రిగుడ, జూన్ 3, మేజర్‌న్యూస్:** యోగ తోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసమని గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి .సునీత అన్నారు. మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు, చిన్నారులకు గ్రంథాలయ శాఖ అధికారిని సునీత ఆధ్వర్యంలో మంగళవారం యోగ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ ప్రతి మనిషికి ఎంతో అవసరమని యోగ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. యోగ ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు యోగవ అవసరం అన్నారు. యోగ మనిషికి ప్రశాంతత కలిగిస్తుందని చెప్పారు. కొన్ని రకాలైన ఆసనాలు తో యోగ చేసినట్లయితే మనిషి శరీరం దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉండి మనిషికి రోజురోజుకు అందాన్ని కూడా పెంచుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, దృఢత్వంగా, అందంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా అవసరమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**- ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్**

**- 65 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డుదారులకు ఇంటి వద్ద వచ్చి రేషన్ పంపిణీ చేయాలి**



**డుంబ్రిగుడ, జూన్ 3, మేజర్‌న్యూస్:** రేషన్ సరుకులు పంపిణీలో నిర్లక్ష్యం చేస్తేడీలర్లపై చర్యలు తప్పవని మండల ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రేషన్ సరుకుల పంపిణీ పై రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్ మాట్లాడుతూ మండలంలోని 65 సంవత్సరాలు వయసు పైబడిన రేషన్ కార్డుదారులు రేషన్ సరుకులు తీసుకునేందుకు రేషన్ దుకాణానికి రావలసిన అవసరం లేదని, సంబంధిత రేషన్ డీలర్లు వారి ఇంటి వద్ద వచ్చి రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని చెప్పారు. 65 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణం వద్ద ఏ డీలర్ అయిన పంపిణీ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.రేషన్ డీలర్లు ప్రజలకు అందించే రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం చేస్తేచర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ రాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే "నవోదయం 2.0" లక్ష్యం

## : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో సమూలంగా నటు సారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై పోలీస్, అటవీ, పంచాయతి రాజ్, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, గిరిజన శాఖలతో రెండవ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. మీటింగ్ లో ప్రధానంగా ఏ, బి, సి కేటగిరిలో గల 151 నాటుసారా పీడిత గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా గ్రామ సభలలో తీర్మానించి సర్టిఫికేట్లు జారీచేయడం జరిగిందని త్వరలోనే నాటుసారా పీడిత మండలాలను కూడా నాటుసారా రహిత మండలాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజు అధికారి అయిన వి.సుధీర్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అనకాపల్లి జిల్లాలో నాటుసారా తయారీ, రవాణా మరియు అమ్మకం ప్రధాన వృత్తిగా కలిగి వున్న (106) మందిని గుర్తించి వారికి జీవనోపాధి కల్పించేవిదంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజు అధికారి జిల్లా కల్లెకర్ ని కోరగా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీచేయడం జరిగింది. మండలాలు, గ్రామాలలో నాటుసారా తయారీ వృత్తి కల్గి వున్నవారు మరియు వారి పిల్లలు కాని చదువుకున్న వారు ఉన్నట్టయితే వారిని ఎక్సైజు స్టేషన్ అధికారులు గుర్తించి వారికి తగు జీవనోపాది కల్పించే విదంగా సంబందిత అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనకాపల్లి జిల్లా ను నాటుసారా రహిత జిల్లాగా త్వరలోనే ప్రకటించడానికి అధికారులతో సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎక్సైజు ఇన్స్పెక్టర్లను ఆదేశించారు ఈ సమావేశంలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి వి సుదీర్, జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డి ఆర్డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ శిరీషా, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు"

# అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ కొత్త డ్రామాలు :జిసిసి చైర్మన్ కిడారి

**అరకులోయ, జూన్ 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యకలాపాలను చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, గిరిజన సహకార సంస్థ రాష్ట్ర చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ విమర్శించారు.అరకులోయ నియోజకవర్గ కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోవడమే కాకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్పడిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలు ఆడుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు కాజేయడం వెన్నుపోటు కాదా అని ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా ఎత్తుకొని తిప్పిన బాబాయిని అతి దారుణంగా గొడ్డలి వేటుతో పొడిచి చంపిన కిరాతకులను కాపాడడం వెన్నుపోటు కాదా అన్నారు. జీవో నెంబర్ 3 రద్దు అయితే ఆ స్థానంలో మరో జీవో ఇవ్వకుండా ఆదివాసులకు జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు.ఈ వెన్నుపోటులపై జగన్మోహన్ రెడ్డిని వైసీపీ శ్రేణులు ముందు ప్రశ్నించాలని ఆయన సూచించారు.ఏడాది కాలంలో 80%



హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని,ఈ ఘనత తమ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం,జనసేన పార్టీల సీనియర్ నాయకులు బాకూరి. వెంకటరమణ రాజు, పాండురంగ స్వామి,పొద్దు. అమ్మన్న,సాయిరాం,కూన రమేష్,మురళి,సూర్యకాంతం, శ్రీనివాసరెడ్డి,చిరంజీవి, వెంకట్రావు, కామేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ గిరిజన మ్యూజియంలో యోగా



(యోగాసనాలు చేస్తున్న దృశ్యం)

**అరకులోయ, జూన్ 3, మేజర్‌న్యూస్:** అరకులోయ గిరిజన సంస్కృతి మ్యూజియం ప్రాంగణంలో ప్రభుత్వ అధికారులు,గిరిజన ప్రజా ప్రతినిధులు,పర్యాటకులు మంగళవారం యోగాసనాలు చేశారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఇక్కడ ఉదయం యోగాసనాల కార్యక్రమాన్ని చేపట్టారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు పర్యాటక సందర్శిత ప్రాంతమైన గిరిజన సంస్కృతి మ్యూజియం ఆవరణలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా పర్యాటకులు,ప్రభుత్వ ఉద్యోగులు,గిరిజన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా యోగా నోడల్ అధికారి ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, 175 మంది యోగా శిక్షకుల పర్యవేక్షణలో చేపట్టిన యోగాసనాల కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. యోగాంధ్ర 2025 వ సంవత్సరం వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు,శారీరక ఉల్లాసానికి,సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఆయుధంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ యోగ పట్ల అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.మన జీవన శైలిలో యోగాను భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.నిరంతర యోగ సాధనతో ఆరోగ్యంగా ఉండవచ్చని రేగం.మత్స్య లింగం పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ ఆరోగ్య భారత్, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ఈనెల 21వ తేదీన జరుపుకోనున్న ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యాటక కేంద్రాలైన మారేడుమిల్లిలో ఈనెల 11వ తేదీన,17వ తేదీన చాపరాయి జలపాతం వద్ద యోగాసనాల కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, టిడిపి మండలశాఖ అధ్యక్షులు ఎల్. మహాదేవ్,ఆనంద్, టిడిపి నాయకులు కిల్లో.నాగరాజు, పాడి.చందు,నీరజ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్టాసింగి. విజయ్ కుమార్,స్వాబి. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పారాది వద్ద రోడ్డుప్రమాదం

**ముగడకు చెందిన ఆర్మీ ఉద్యోగి తూముల సత్యం మృతి**



**బాడంగి, జూన్ 3, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పారాది వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డుప్రమాదంలో ముగడ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి తూముల సత్యం (వయస్సు సుమారుగా 52 సంవత్సరాలు) దుర్మరణం చెందారు. తూముల సత్యం బొబ్బిలి నుండి రామభద్రపురం టూవీలర్‌పై ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో ప్రమాదం చోటుచేసుకుని ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తూముల సత్యం 1994లో సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ (CRPF) లో ఉద్యోగంలో చేరి, సేవలందిస్తూ ఉన్నారు. 2001లో వివాహం చేసుకుని ప్రస్తుతం భార్య నాగ రత్నం, కొడుకు అరవింద్ (ఇంజినీరింగ్ పూర్తిచేశాడు), కుమార్తె బిందుతో (ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శిక్షణలో ఉంది – విశాఖపట్నం) కలిసి ఇటీవల బొబ్బిలిలో కొత్తగా నిర్మించిన ఇంట్లో నివసిస్తున్నారు. ఇటీవలే ఆయనకు ASI నుండి 80 CRPF SI పదవికి పదోన్నతి లభించి, బుధవారం జగదల్పూర్‌లో కొత్త బాధ్యతలు స్వీకరించాల్సి ఉండగా, ఒక నిరీక్షణాతీత రోడ్డుప్రమాదం ఆయన జీవితాన్ని తీసుకుపోయింది. ఆయన రామభద్రపురం గ్రామానికి వెళ్లి అక్కను కలవాలని ప్రయాణించగా ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వివాదాలకు దూరంగా, నిష్కల్మషమైన జీవితం గడిపిన తూముల సత్యం మృతవార్త ముగడ గ్రామానికి చేరగా గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామమంతా శోకసంద్రంగా మారింది. మృతదేహానికి బుధవారం ఉదయం 9 గంటలకు ముగడ గ్రామంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మాజీ సీఎం చేస్తున్న ధర్నాలపై విమర్శనాస్త్రాలు సంధించిన ఎమ్మెల్యే



**లక్కవరపుకోట, జూన్ 3, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్ రాష్ట్రంలో టిడిపి పాలనపై విమర్శలు చేస్తూ చేస్తున్న ధర్నాలను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఖండించారు ఈ సందర్భంగా ఆమె మంగళవారం ఎల్కోట లోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ తండ్రి వైయస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అండ చూసుకొని లక్షల కోట్లను సంపాదించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు అవినీతి అధర్మం కోసం మాట్లాడుతూ రోడ్డు ఎక్కడం విడ్డూరంగా ఉందని ఆమె దుయ్యబెట్టారు సీఎం కుర్చీ కోసం తండ్రి సవాని పక్కనపెట్టి బేరాలు ఆడిన జగన్మోహన్ రెడ్డి నీతిగా నీతులు కోసం మాట్లాడడం నవ్వొస్తుందని అన్నారు సంక్షేమ అభివృద్ధి దేయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయాను అనే ఉడుకు బోతుతనంలో మాట్లాడుతున్నట్లు ఉంది అని అన్నారు దెయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఇదేనని ఆమె అన్నారు అమ్మకు చెల్లెకు వెన్నుపోటు పొడిచి చిన్నాను గొడ్డలి వేటు కి బలి చేసిన వారిని కాపాడేందుకు సాయం చేసిన వ్యక్తిజగన్ అని తను చేసిన తప్పులను కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి దొంగ ధర్నాలు డ్రామాలు ఆడుతున్నాడని ఆమె అన్నారు ప్రజలు ఇంతలా అసహ్యించుకొని అధికారం లేకుండా చేసిన మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు కొత్త వేషాలతో ధర్నాల పేరుతో బయటకు రావడం జరుగుతుందని ఇదంతా ప్రజలకు గమనిస్తున్నారని ఆమె అన్నారు 70% ఇచ్చిన హామీలు వచ్చిన ఏడాదిలో నెరవేర్చిన ఏకైక పార్టీ టిడిపి పార్టీగా ఆమె పేర్కొన్నారు ఇప్పటికైనా డ్రామాలు కట్టిపెట్టి సరైన మార్గంలో వెళ్తే ప్రజలు కొంతైనా ఆదరిస్తారేమో అని లేదంటే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా ఉండవని ఆమె జోస్యం చెప్పారు అధికారంలో ఉన్నప్పుడు మద్యపాన్నిషేధమని మెగాడి ఏస్ సి అని కళ్ల బొల్లి కబుర్లు చెప్పి మహిళలని నిరుద్యోగ యువతని మోసం చేసి బీసీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిలిపి వేసి అనేక మందిని కక్ష సాధింపులతో భయభ్రాంతులకు గురిచేసి ఎందరో అమాయకుల ఆవేదనకు కారణం అయిన జగన్ మోహన్ రెడ్డి ని అతని మాటలని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని ఆమె అన్నారు ఈ ప్రెస్ మీట్ లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సిరిమాను సంబరం

**– శ్రీ ఇప్పలపోలమ్మ, యర్ర కంచమ్మ, బంగారమ్మ పండగ కు పోటెత్తిన భక్తజనులు – అమ్మవారికి పట్టు వస్త్రాలుసమర్పించిన ఎమ్మెల్యే బోనెల విజయచందర్**

**– పోలీస్ బందోబస్త్ నడుమ ప్రశాంతంగా సాగిన జాతర**



**పార్వతీపురం, జూన్ 3, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఆరాధ్యదైనంశ్రీ ఇప్పల పోలమ్మ, యర్ర కంచమ్మ, బంగారమ్మ జాతర అంగరంగ వైభవం గా సాగింది. మద్యాహ్నాం ఆరంభమై సాయం లుమూసింది. ఇంతవి ముందు అమ్మవారిని దర్శించుతనెందుకు సుదూర ప్రాంతాల ముడి తరలి వచ్చిన భక్తముతోగ్రా కేలికంచానంది. ఇకపోస్తే రాజ విభంగా భక్తులు తరలి వచ్చారు. ఉదయ ప్రాంగణానికి రుకొని అమ్మవారిని దర్శించుకు నేందుకు బారల లుతీరారు మంగళవారం మొత్తంగా 2లక్షల భక్తులు ఆంధ్ర నుంచి కాకుండా ఒరిస్సా రాష్ట్రాల నుంచి జనాలుతరలి వచ్చారు. వర్గాలన్నీ వాహనం వతో బలాడాయి. కాగా మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పార్వతీపురం శాసన సభ్యులుబోనెల విజయ చందర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి ఘటాలను మోసి ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా మొక్కులు చెల్లించుకనేందుకు విచ్చేసిన భక్త జనులతో ఆలయ ప్రాంగణమంతా ఊకపోస్తే రాలని విధంగా తయారైంది. మరోవైపు విచిత్ర వేషధారణలు, యితరత్రా కార్యక్రమాలతో పార్వతీపురం అమ్మవార్ల జాతర అద్యంతం సందడిగా సాగింది. మధ్యాహ్నం 5.30 గంటలకు సినిమాను సంబరం మొదలైంది. ఉత్సవ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు సమక్షంలో కమిటీ సభ్యులు పూజారి ను భుజాలపై మోసుకుని వచ్చి సరిమానురు అధిరోహింప చేశారు. పూజలు అందుకున్నారు. శ్రీ యర్ర కంచమ్మ తల్లి సిరి మాను జగన్నాధపురం, కొత్త వీధి మీదుగా మెయిన్ రోడ్డు పాత బస్టాండ్ కు సిరిమాను చేరుకున్నది అక్కడ నుండి తిరుగు ముఖం పట్టిన అమ్మవారుఅలాగే శ్రీ ఇప్పలపోలమ్మ తల్లి సిరిమాను పోలిస్టేషన్ వీధి మీదుగానాలుగు రోడ్ల కూడలికి చేరుకుంది కి చేరుకున్నారు. ఆనవాయితీ ప్రకారం జరగాల్సిన తంతును అధికార యంత్రాంగం విజయవంతంగా ముగించింది. మరోవైపు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్త్ ఏర్పాటు చేసింది. ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ మాధవరెడ్డి: శ్రీ ఇప్పల పోలమాంబ, యర్ర కంచమ్మ,సిరి మానోత్సవం సందర్భంగా మంగళవారం ఎస్పీ మాధవరెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదనపు ఎస్పీ , ఏ ఎస్ పి అంకిత సురాణాలతో కలిసి సిరిమాను సంబరం సజావుగా సాగేలా తరచూ సూచనలు చేస్తూ శ్రీ ఇప్పల పోలమాంబ, శ్రీ యర్ర కంచమ్మ, శ్రీ బంగారమ్మ జాతర ఆద్యంతం విజయవంతంగా సాగేలా చూశారు.

## రైతులు సబ్సిడీ విత్తనాలు వినియోగించుకోవాలి

**–మండల ఎంపీపీ, జడ్పిటిసి**





**డుంబ్రిగుడ, జూన్ 3, మేజర్‌న్యూస్:** సబ్సిడీపై ప్రభుత్వం అందించే విత్తనాలను మండల రైతులు వినియోగించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ చెప్పారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 90% రాయితీపై అందిస్తున్న వరి విత్తనాలను సకాలంలో రైతులు వినియోగించుకుని లబ్ధి పొందాలని వారు చెప్పారు. రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెట్టి వ్యవసాయం చేసినట్లయితే రైతులు అధిక దిగుబడులతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోతంగి పంచాయితీ ఎంపీటీసీ గీత, స్థానిక సర్పంచ్ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, సింహాద్రి, భీమరాజు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీలో పురుగుల దండు.!


**– ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్న పురుగులు – ప్రత్యక్ష నరకం చూస్తున్న గర్భాం, భైరిపురం గ్రామాలు ప్రజలు – నాయకుల, అండ దండలతో బాధ్యత లేకుండా వ్యవరిస్తున్న అధికారులు**



**మెరకముడిదాం, జూన్ 3, మేజర్‌న్యూస్:** కోట్లాది రూపాయల ఖర్చు పెట్టి ప్రజల ఆహార ధాన్యాలు నిల్వల కోసం నిర్మించిన భైరపురం మార్కెట్ కమిటీ గోడోన్లు ఇప్పుడు ఆ ప్రజలు ఆరోగ్యాన్నే బలి తీసుకునే పరిస్థితులు ఉన్నాయి. మార్కెట్ కమిటీ లో బయలు దేరిన సుంకు పురుగుల దండు వలన చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కకా వికలమవుతున్నారు. ఈ పురుగులు మిడతల దండును తలపించి చుట్టు ముట్టేస్తున్నాయి. ఇక్కడ అధికారులు తీరు చూస్తుంటే " తాళం వేసి గొళ్ళెం మరిచిన " చందాన వ్యవహరిస్తున్నారు. కొన్ని కోట్లు రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన గోడౌన్ లో, ప్రజల ఆరోగ్యం నకు సంబంధిన సేఫ్టీ మెజర్సు పాటించ లేదంటే అధికారులు తీరుపై ఆనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది వరలో ఇక్కడ అధికారులు" బియ్యం నిల్వల్లో చేతి వాటం చూపించి గోల్ మాల్ చేస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపించాయి. మొదటి నుండీ ఇక్కడ పనిచేసే ఉద్యోగులు " రాజకీయ నాయకులు ఆశీస్సులు, అండదండలతో జవాబు దారీ తనం లేకుండా పనిచేస్తున్నారన్న అపవాదు వారిపై ఉంది. అకారణంగానే వారు నిర్లక్ష్యం తోనే పనిచేస్తున్నారు . ఇప్పుడు ఆ నిర్లక్ష్యమే ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తోంది. చర్యలు తీసుకుని పురుగులు ను నివారించే అధికారులు" అయితే మాకేంటి అన్నట్లు" వ్యవహరిస్తున్నారు. చుట్టు ప్రక్కల నివాసముంటున్న వారు, గర్భా%శీ%, భైరిపురం గ్రామాల ప్రజలు మాత్రం ఆ పురుగులతో ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. పురుగుల దండు.. కాస్తా మసుపు కాచినా మీద పడి దాడి చేస్తున్నాయి. అవి ప్రకృతి పుట్టించిన పురుగులు కాదు. అధికారుల నిర్లక్ష్యం సృష్టించిన పురుగులు. ఈ పురుగులు కంటికి కానరావు. క్షణాల్లో వందల పురుగులు మనిషిని చుట్టు ముట్టేస్తాయి. వాటి పాలపడ్డామో ఆస్పత్రిలో చేరాల్సిందే. ఆ రహదారి గుండా వెళ్ళేవారికే కాకుండా నివాసాల్లో ఉన్న వారిని క్షణాల్లో ఇవి ముక్కు, చెవులు, కళ్ళు, నోరు ఇలా నవరంధ్రాల్లో నుంచి మన శరీరం లో ప్రవేశంచేసి ఈ బాధకన్నా నరకమే నయమనేలా చేస్తున్నాయి. ఈ ప్రాంత వాసులకు క్షణ క్షణం ప్రత్యక్ష నరకమే. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పే అధికారే లేడు. పదుల సంఖ్యలో ఈ మార్కెట్ కమిటీ లో ఉద్యోగులు ఉండి , లక్షల్లో జీతాలు తీసుకుని , ప్రజారోగ్యముపై కనీసం స్పందించకపోవడం బాధాకరం. బాధ్యత ప్రజానీకం పురుగుల కన్నా మా బతుకులు హీనమా అని దీనంగా అడుగుతుంటే బాధతో చలించని గుండె ఉండదు. కానీ, పట్టించుకోవాల్సిన వారికి పట్టించుకునే తీరికలేదు. పై అధికారులకు సమస్యను నివేదించే సమయము లేదు. దాంతో పరుగులతో సహజీవనం అక్కడివారికి అలవాటై, అనారోగ్యంపాలై, ఆయుష్షు కోల్పోతూ జీవచ్చావాల్లా బతుకుతున్న దృశ్యం చూసేవారికి కంటతడి పెట్టిస్తుంది. జంట గ్రామాల్లాంటి గర్భాం , భైరపురం-గ్రామాల మధ్య భైరిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మధ్య పీడీఎస్ బియ్యం నిల్వచేసే గోడౌన్ల గతంలో నిర్మించారు. చిన్న పురుగులు పెద్దవై అవి కోట్ల సంఖ్యలో చిన్న పురుగులను ఉత్పత్తి చేస్తే, అవి పెరిగి పెద్దవై, అవి కూడా కోట్లాది పురుగులను వ్యాప్తిచేస్తున్నాయి. దీంతో ఈప్రాంతమంతా పురుగుల మయం. ఇళ్ళల్లోకి పురుగులు. ఒళ్ళల్లోకి పురుగులు. ఎటు చూస్తే ఆటే పురుగులు. నిలుచోనివ్వవు. కూర్చోనివ్వవు. పడుకోనివ్వవు. భోజనానికి కూర్చుంటే అక్కడా పురుగులు. పదులు వందలు కాదు లక్షల్లో! విశేషమేమంటే, ఈ గోడౌన్లను అనుకొని ఉన్న 24/7 ప్రభుత్వాస్పత్రిలో రోగులనూ ఇవి చుట్టుముట్టి కొత్త రోగాలను తెస్తున్నాయి. మేము రాము బాబోయ్ ఈ దవాఖానకు అంటూ ఈ ఆస్పత్రిలో చేరాలంటే జడిసిపోయే దుస్థితి. ఇంకోవైపు, పంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి ఎస్సీ హాస్టల్ పక్కనే ఉన్నాయి. ఈ పురుగుల దండు ఇలానే కొనసాగితే అవన్నీ ఖాళీ చేసే పరిస్థితి దగ్గరలోనే ఉంది. ఇక్కడకు పనిమీద వెళ్లిన వారికి నరకమే. మరోవైపు అనుకొని ఉన్న గ్రామ సచివాలయంలో కూడా వేలసంఖ్యలో పురుగులు చొరబడి నరకాన్ని తలపింపజేస్తున్నాయి. పక్కనే ఆనుకొని ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ఈ పురుగుల బాధ భరించలేక బెంబేలెత్తుతున్నారు. గోడౌన్ల పర్యవేక్షణ గాలి కొదిలి ప్రజల ఆరోగ్యంతో చెలగా టమాడడం ఏమిటని వారు సూటిగా అధికారులను ప్రశ్నిస్తున్నారు. మేం చావాలా?బతకాలా?అని నిలదీస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే, విషపురుగులకు తమ బతుకులు బలయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించని పక్షంలో ప్రత్యక్ష పోరాటానికి వెనుకడబోమని హెచ్చరిస్తున్నారు.

## జేఈఈలో వేదాంతు విద్యార్థి దక్ష్ కి జాతీయస్థాయి 15 ర్యాంకు




విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్ర హామీగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరు కి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రం లో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్ కి చెందిన విద్యార్థి దక్ష్ తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈ లో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్( వీఎల్ సీ )లను ఇండియా అంతటా విస్తరించిందన్నారు. ఈ కేంద్రాలు మంచి చదువు ని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా కార్యక్రమాల్లో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయన్నారు.

## డిస్నీ ట్రాపికల్ కలెక్షన్‌ను విడుదల చేసిన మాక్స్ ఫ్యాషన్

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ డిస్నీ యొక్క లిలో & స్టిచ్ షో రిలీజ్ కు ముందు మాక్స్ ఫ్యాషన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్ ను పిల్లలు, టీన్స్ & యువత కోసం ఆవిష్కరించిందని డిస్నీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా డైరెక్టర్ ప్రియా నిజారా, మాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా చెప్పారు. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్ ని మరియు ఐల్యాండ్ స్పిరిట్ ను ఆవిష్కరిస్తుందన్నారు.




ఇది అభిమానులకు లేటెస్ట్ మరియు ఉల్లాసభరితమైన స్టైల్స్ ని అందిస్తుందన్నారు. ట్రెండీ మరియు అందరూ చాలా హ్యాపీగా యాక్సెస్ చేయగల దుస్తులకు ప్రసిద్ది చెందింది ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ మాక్స్ యొక్క ఉత్సాహభరితమైన కలెక్షన్ ఇది అన్నారు. మే 24న ముంబయిలోని మెగుమిలో జరిగిన ఉత్సాహభరితమైన ప్రదర్శనలో మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పేరెంటింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు మరియు వారి పిల్లలతో ఒక సరదా ఫ్యాషన్ వాక్ జరిగిందన్నారు. ఇది స్టోరీ యొక్క ఐలాండ్ స్పిరిట్ కు ప్రాణం పోసిందని, నటి బిపాషా బసు షో స్టాపర్‌గా షోను అలంకరించారన్నారు. ఉత్సాహభరితమైన ప్రింట్లు మరియు నారింజ, బ్రీజీ బ్లూస్, రిఫ్రెషింగ్ గ్రీన్స్ మరియు కలలు కనే పాస్టెల్‌ల ప్రకాశవంతమైన వేసవి పాలెట్‌ను కలిగి ఉందన్నారు. దాదాపు ఒక దశాబ్దం క్రితం మొదటి డిస్నీ-థీమ్ డ్ కలెక్షన్ ను ప్రారంభించామని, ఎల్లప్పుడూ డిస్నీ యొక్క టైంలెస్ కథల నుండి ప్రేరణ పొందుతాము" అని అన్నారు ఆయన మాట్లాడుతూ... "క్లాసిక్‌ల నుండి ప్రేరణ పొందడం ఎల్లప్పుడూ మా యువ వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుందన్నారు. మా తాజా 'లిలో & స్టిచ్'-థీమ్డ్ కలెక్షన్ డిస్నీతో మా బలమైన సృజనాత్మక సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది." అని అన్నారు.

## జైలులో ఖైదీల పట్ల సిబ్బంది ఎలాంటి వివక్ష చూపకూడదు

### బొబ్బిలి సబ్ జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

బొబ్బిలి, జూన్ 3, మేజర్‌న్యూస్: సబ్ జైలు లో ఉన్న ఖైదీల పట్ల సంబంధించిన అధికారులు, సిబ్బంది ఎలాంటి వివక్ష చూపకూడదని జిల్లా జడ్జి మరియు జిల్లా సేవాధికారి సంస్థ చైర్మన్ ఎం. బబిత గారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి సబ్ జైలు ను జిల్లా జడ్జి బబిత గారు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి యొక్క ఆదేశాలు మేరకు సందర్శించడం జరుగుతుందని చెప్పారు.



విజయనగరం ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీలు పట్ల వివక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపరింటెండెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసారు. అనంతరం జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. అలాగే జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిర్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు. రిమాండ్లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉన్నవారు ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకొని, అట్టివారికి బొబ్బిలి మండల న్యాయ సేవా కమిటీ ఉచితంగా న్యాయవాదిని అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, వంటగదిని మరియు స్టోర్ రూమ్ ను పరిశీలించి నిత్యవసర వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

## ఒలింపియాడ్ అవార్డులలో ప్రతిభ చూపిన విశాఖపట్నం విద్యార్థులు

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలోని ప్రియాంక విద్యాయోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2024-25 సంవత్సరానికి ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్ పరీక్షల్లో అగ్రస్థానంలో నిలిచారు. సైరా థాపా ధర్షిహా పత్రోబోత్ అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంకు సాధించారు. ఇసారపు జస్వంత్ శ్రీ, కోటగిరి కీర్తి చందన ఇద్దరూ అంతర్జాతీయ సామాజిక శాస్త్ర ఒలింపియాడ్‌లో రెండవ ర్యాంకు సాధించారు. కాండ్రపువంసి కృష్ణారెడ్డి, సుంకరి రేవంత్, కాకినాడ నీహాల్ అనే ముగ్గురు అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో మూడవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ ఎఫ్ వ్యవస్థాపక డైరెక్టర్ మహాబీర్ సింగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యార్థుల విజేతల అద్భుతమైన విజయాలను జరుపుకోవడమే కాకుండా, సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ ఓ ఎఫ్) 72 దేశాల నుండి అంకితభావంతో పనిచేసిన ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయుల పనితీరును కొనియాడారు. ఈ సంవత్సరం ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్‌లో విశాఖపట్నం నుండి 45600 మందికి పైగా విద్యార్థులు సహా 72 దేశాల నుండి సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. టింపనీ పాఠశాల, ప్రియాంక విద్యాయోదయ ఉన్నత పాఠశాలతో సహా విశాఖపట్నం నుండి ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి.

## పెద్ద వయసు వారిలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

విశాఖపట్నం, జూన్ 3, మేజర్‌న్యూస్: జాతీయ క్యాన్సర్ సర్వైవర్స్ దినోత్సవాన్ని భారతదేశం జరుపుకుంటున్న వేళ, పెద్ద వయస్సు వ్యక్తులలో పెరుగుతున్న క్యాన్సర్ భారం ఆందోళన కలిగిస్తోందని పలువురు వైద్యులు ఆందోళన వ్యక్తపరిచారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాలలో పెద్ద వయస్సు వారిలో క్యాన్సర్ ప్రాబల్యం క్రమంగా పెరిగింది, ఇప్పుడు ఇది జాతీయ సగటు కంటే నాలుగు రెట్లు ఎక్కువగా దీని ప్రాబల్యం కనిపిస్తోందని అంచనా వేయబడింది. పెద్ద వయసు రోగులు తరచుగా కోమార్బిడిటీలు, నయం కావటానికి ఎక్కువ సమయం తీసుకోవటం మరియు శస్త్రచికిత్స ప్రమాదాలు పెరగటం వంటి అదనపు అవరోధాలను ఎదుర్కొంటున్నందున, ఈ ధోరణి వైద్యులకు కీలకమైన సవాలును అందిస్తుంది. విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్స్ వద్ద , ఇటీవల జరిగిన రెండు విప్లవాత్మక శస్త్రచికిత్సలు ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద వయసు రోగులకు రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స పద్ధతులు క్యాన్సర్ చికిత్సను ఎలా మారుస్తున్నాయోనొక్కిచెప్పాయి. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 77 ఏళ్ల వ్యక్తికి రాష్ట్రంలోనే తొలిసారిగా రోబోటిక్ సహాయంతో ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ చేశారు. ఇది క్లోమం యొక్క తల, చిన్న ప్రేగు (డుయోడెనమ్) యొక్క భాగం, పిత్తాశయం మరియు పిత్త వాహికను తొలగించే అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స. ఓపెన్ సర్జరీ తో కలిగే రికవరీ భారం మరియు అధిక ప్రమాదం కారణంగా ఈ ప్రక్రియ సాధారణంగా పెద్ద వయసు రోగులలో నివారించబడుతుంది. అయితే, అధునాతన డా విన్సీ టెక్నాలజీని ఉపయోగించి రోబోటిక్ విధానం తో చేసిన శస్త్రచికిత్స కారణంగా , రోగి కేవలం ఏడు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యాడు, అతనికి శస్త్రచికిత్స సంబంధిత సమస్యలు ఏమీ రాలేదు. ఓపెన్ సర్జరీతో పోలిస్తే, ఇప్పుడు చురుకుగా మరియు నాణ్యమైన జీవితాన్ని గడుపుతున్నాడు. ఓపెన్ సర్జరీ కారణంగా కోలుకోవటానికి సాధారణంగా ఈ తరహా శస్త్రచికిత్సల్లో 2-3 వారాలు పట్టవచ్చు. "సాంకేతికత ఆధారిత క్యూరేటివ్ సర్జరీలను పెద్ద వయసు రోగులకు అందుబాటులో ఉంచడంలో మనం ఎంత దూరం వచ్చామో ఈ కేసు ప్రతిబింబిస్తుంది" అని విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్స్‌లో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు రోబోటిక్ సర్జరీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బిశ్వబసు దాస్ అన్నారు. "రోబోటిక్ సహాయం , ఈ ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా, శరీరంపై కనీస ఒత్తిడితో అద్భుతమైన ఆంకోలాజికల్ ఫలితాన్ని సాధించడంలో కూడా మాకు సహాయపడింది" అని అన్నారు.

## బాల్య వివాహాలకు స్వస్తి పలకండి:కృష్ణకుమారి



(బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం)

అరకులోయ, జూన్ 3, మేజర్‌న్యూస్: గిరిజనులు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్‌సిపిఏ) మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చొంపి, కొత్తవలస గ్రామాల్లో బాల్య వివాహాలు, గంజాయి,సారా వల్ల కలిగే అనర్థాలపై గిరిజనులు, గిరిజనేతరులకు ఆమె మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెచ్ ఆర్ ఏ సి ఏ ఉమెన్స్ సెక్షన్ ప్రెసిడెంట్ కె. కృష్ణకుమారి మాట్లాడుతూ చిన్ననాటి పెళ్లిళ్ల వల్ల జీవితాలు సర్వనాశనమవుతాయన్నారు. అదేవిధంగా గంజాయి అక్రమ రవాణా,సాగు,నాటు సారా తయారీ,విక్రయాలు వంటివి చట్టరీత్యా నేరమని,ఈ మేరకు వాటి జోలికి పోవద్దని ఆమె సూచించారు.గంజాయి వల్ల అనేక మంది అమాయకులు కటకటాలు లెక్కబెడుతున్నారని,సారా సేవించడం వల్ల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆమె గిరిజన,గిరిజనేతరులకు వివరించారు.ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని కోరుతూ గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు కృష్ణకుమారి తెలిపారు.హెచ్ ఆర్ ఏ సి ఏ చేపడుతున్న అవగాహన కార్యకలాపాలతో అనేకమంది జీవితాల్లో పెను మార్పులు సంభవించినట్టు ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఉపాధ్యక్షుడు కె.సింహాచలం పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- ప్రతిపక్ష పార్టీల పథకాలను కూటమి నిర్వీర్యం చేస్తోంది**

**- ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య**



**చింతపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** రేషన్ లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోందని, ఇందులో భాగంగా నే ఎండియు వాహనాలను రద్దుచేసి డి ఆర్ డిపోలను ప్రారంభించిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు అమలు చేసిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే పన్నాగంలో భాగంగా గత వైకాపా ప్రభుత్వంలో ప్రతిష్టా త్మకంగా అమలు చేసి ఇంటిం టికి రేషన్ అందించే ఎండియు వాహనాలను కూటమి ప్రభుత్వం తొలగించి, పాత పద్ధతిలో డిఆర్ డిపో ల ద్వారా నిత్యవసర సరుకుల ను పారదర్శకంగా పంపిణీ చేస్తామనిచెప్పడం రేషన్ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడానికేన న్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు ఇంటింటికి నిత్యవసర సరుకులు అందించే ఎండియు వాహనాలను తొలగించి డి ఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని రేషన్ లబ్ధి దారులను ఇబ్బంది పెట్టడం బాధాకర మన్నారు. నమ్మి ఓట్లు వేస్తే తమను ఇబ్బంది పెట్టే విధంగా పథకాలను రూపకల్పన చేయడం కూటమి ప్రభుత్వానికి తగునా, అని రేషన్ లబ్ధిదా రులు ప్రశ్నిస్తు న్నారన్నారు. సాఫీగా సాగిపో తున్న రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కేవలం వైకాపా తీసుకువచ్చిన ఎండియు వాహనాలను తొలగించి ఆ ఉద్యోగులను, తద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తోనే కూటమి ప్రభుత్వం ఈ విధంగా నియంతృత్వ నిర్ణయాలు తీసుకుం టుందని వారు ఆరోపించారు. జూన్ ఒకటవ తేదీ నుంచి డిఆర్ డిపోల ద్వారా రేషన్ అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి నప్పటికీ ఇంటర్ నెట్ సహకరించడం లేదనే నెపంతో రేషన్ లబ్ధిదారులను డిఆర్ డిపోల చుట్టూ తిప్పించు కుంటున్నారని, మారుమూల గిరి గ్రామాలలో సుదూర ప్రాంతా లకు వెళ్లి రేషన్ తెచ్చుకోవలసిన దుస్థితి కలగడంతో ఈ ప్రాంత ప్రజలు ఓటమి ప్రభుత్వం పై అసహ నం వ్యక్తం చేస్తున్నారని, కేవల ం వైకాపా తెచ్చిన పథకాలను నిర్వీర్యం చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నమ్మి ఓట్లేసిన ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి మన్య ప్రాంతంలో ఎండియు వాహనాల వ్యవస్థను కొన సాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఆదివాసీ ట్రస్టు కార్యక్రమాలపై విచారణ చేయాలి

**- ట్రస్ట్ పేరిట వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇప్పించాలి**

**- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్**



**చింతపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా లో ఆదివాసీలను మోసగిస్తున్న ఆదివాసీ ట్రస్టు కార్య క్రమాలపై విచారణ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు.. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఆదివాసీ ట్రస్టు పేరుతో కోట్ల రూపా యలు వసూలు చేసి ఆది వాసులను మోసగించారని, ఈ విషయంలో న్యాయం చేయాల ని, సోమవారం చింతపల్లిలో ఏజెన్సీ లో స్పెషల్ డీఎస్సీ సాధన కై జరిగిన జీపు జాత సభలో బాధిత ఆదివాసులు పిర్యాదు చేశారని సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ట్రస్టు పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆదివాసి ట్రస్ట్ తమను మోసగించినట్లు ఆదివాసులు పిర్యాదు చేశారన్నారు. ట్రస్టు నిబంధనల ప్రకారం ట్రస్టు సేవ కార్య క్రమాలు మాత్రమే చేయాలన్నారు. ఆదివాసీ ట్రస్టు నిబంధనలకు వ్యతి రేకంగా ఆదివాసీ ట్రస్టు కార్య క్రమాలు జరుగు తున్నాయని, ప్రభుత్వం జోక్యం చేసుకుని పోలీసులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రస్టు నుండి మోస పోయిన ఆదివాసులకు వారు కట్టిన డబ్బులు ట్రస్టు నుండి తిరిగి ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసుల నుండి వసూలు చేసిన డబ్బు లతో బిట్ కాయిన్స్ వ్యాపారా లు, ఆన్లైన్ బిజినెస్ చేస్తున్న ట్లు ఆదివాసులు పిర్యాదు ఇచ్చా రన్నారు. ట్రస్టు ద్వారా ఉచితం గా విద్య, ఉద్యోగం, గ్రామాల అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు డబ్బులు వసూ లు చేసి మోసగించారని ఆదివాసులు పిర్యాదులో బాధితులు పేర్కొన్నారని, దీనిపై ప్రభుత్వం, పోలీసులు జోక్యం చేసుకుని ట్రస్టు నిబం ధనలకు వ్యతిరేకంగా పని చేస్తూ ఆదివాసులను మోసగి స్తున్న ఆదివాసీ ట్రస్టు కార్య క్రమాలపై విచారణ చేయా లని, ఆదివాసుల నుండి వసూలు చేసిన కోట్లాది రూపాయలు డబ్బులు తిరిగి ఇప్పించాలని, అదే క్రమంలో ఆదివాసులను మోసగిస్తున్న వారిపై చర్యలు తీసుకొని అమాయక ఆదివాసులకు న్యాయం చేయాలని కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి ట్రస్ట్ బాధిత. వైస్ చైర్మన్. కొయ్యం చిన్నబ్బాయి, కార్యదర్శి. వండలం బాలయ్య. చిక్కుడు అశోక్ లతో పాటు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ధనుర్జయ్, చిరంజీవి , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు కృషి చేయాలి

**పెదవలస పి హెచ్ సి వైద్యాధికారిణులు కోమలి, పృద్విషా**



**చింతపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మలేరియా మాసోత్స వాలను గ్రామ గ్రామాన నిర్వహించి మలేరియా నిర్మూలనకు గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు కృషి చేయాలని పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి లు డాక్టర్ కోమలి, డాక్టర్ పృధ్వీషాలు అన్నారు. ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశా డే కార్య క్రమం ను పురస్కరించుకొని మంగళవారం పెదవలస ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ఉన్న ఆశా కార్యకర్తల తో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన దోమల నివారణకు నడుం బిగించాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిస రాల పరిశుభ్రతకు ప్రతి ఒక్క రూ కృషి చేసిన నాడే మన్య ప్రాంతంలో మలేరియా అంతం అవుతుందని అన్నారు. ఇప్ప టికే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తీసుకున్న అనేక నిర్ణయాలతో మలేరియా తగ్గు ముఖం పట్టిం దని, అక్కడక్కడ ఉన్న మిగిలి న మలేరియాను కూడా అంత మొందించేందుకు ,ఆశా కార్యక ర్తలు గ్రామాల లోనీ ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. అనంతరం టి బి సూపర్వైజర్ అశోక్ మాట్లాడు తూ క్షయ వ్యాధి నివారణకై ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించా లన్నారు. దగ్గు, జ్వరం తదితర లక్షణా లున్న 100 మందిలో 50 మందికి కల్లె పరీక్ష, 50 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. కళ్ళే పరీక్షలో నెగిటి వ్ వచ్చిన వారికి కూడా ఎక్స్ రే పరీక్షలు నిర్వ హించా లని, ఈ విషయమై ప్రతి ఒక్క ఆశా కార్యకర్త తమ పరిధిలో ఉన్న గృహాల లోని కుటుంబ సభ్యు ల యొక్క వివరాలను రాసుకు ని దగ్గు, జ్వరం లక్షణాలున్న ప్రతి ఒక్కరి నుంచి కళ్లే పరీక్షకు శాంపిల్స్ తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన సూచిం చారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, టీ బీ ఎస్టిఎల్ఎస్ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దేవమణి ఎం ఎల్ హెచ్ పి లు సంతోషి, అనీషా జోయ్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి - రాజుగారి అల్లుడు ఆక్రమణ

**- చోద్యం చూస్తున్న కూటమి నాయకులు**

**- పట్టనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు**



**అనకాపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని తగరంపూడి గ్రామ రెవెన్యూ పరిధిలోని గ్రామ సర్వే నంబర్ 60 లోని సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన ఒక రాజు గారి అల్లుడు మరీ బరి తెగించి ఆక్రమించేస్తున్నా, యంత్రాల సాయంతో చదును చేస్తున్నా అడిగేవారే లేకుండా పోయారు ఆ గ్రామంలో. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ ఉంటే కనీసం గ్రామానికి చెందిన కూటమి నాయకులు సైతం చోద్యం చూస్తూ ఉండి పోవటం దేనికి సంకేతం. ఇక రెవెన్యూ ఉద్యోగస్థులు మరీ దారుణంగా రాజుగారి మోచేతి నీళ్ల కోసం వెంపర్లాడుతున్నారు అని భోగట్టా ! సదరు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు పక్కా స్కెచ్ తో కూటమి నాయకుల సహాయ సహకారాలతోనే యంత్రాలను ఉపయోగించి భూమిని చదును చేసి ఆక్రమణ చేస్తున్నారు. అయినా ఆక్రమణలను ప్రశ్నించే ప్రజా నాయకుడు గాని, ఆపగలిగె రెవెన్యూ సిబ్బంది గాని లేకపోవడం నిజంగా విడ్డూరమే. గ్రామానికి కూతవేటు దూరంలో యంత్రాల సహాయంతో భూమిని చదును చేస్తున్నా కాన రాకపోవడం, గుర్తించకపోవటం కళ్ల అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి రాజు గారి అల్లుడు ఆక్రమణలను అడ్డుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గంజాయి వద్దు...ప్రత్యామ్నాయ పంటలు ముద్దు

**రైతులు, యువతకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**



**చింతపల్లి, జూన్ 3, మేజర్‌న్యూస్:** దుష్ప్రభావాలు కలిగించే గంజాయి సాగు, రవాణా లు వద్దు. ఆరోగ్యాన్ని కలిగించే రాజ్ మా, వరి వంటి వ్యవసాయ పంటలే ముద్దు అని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బలపం గ్రామంలో మంగళ వారం ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ గంజాయి సాగు, అక్రమ రవాణాల వలన అనేక మంది అమాయక గిరిజనులు జైళ్ల లో మగ్గు తున్నారని, గంజాయి వలన దుష్ప్రభావాలు కలగడ మే గాక గిరిజనులు, యువత కేసులలో చిక్కి ఆ కుటుంబా లు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. దీనిపై ఆపరేషన్ పరివర్తన ద్వారా రైతులు, యువతకు అవగాహన కల్పించేం దుకు ఇటువంటి కార్య క్రమం నిర్వ హించడం అభి నందనీయం అన్నా రు. ఈ సందర్భంగా మండల వ్యవ సాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా జోలికి పోకుండా ప్రత్యా మ్నాయ పంటలు సాగు పై ఆసక్తి ఉన్న రైతులకు రాజ్ మా చిక్కుళ్ళు, వరి వంటి వ్యవసాయ పంటలను సాగు చేసేందుకు 90 శాతం రాయి తీ పై విత్తనాలు అందిస్తా మన్నారు. ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం నిమిత్తం ఉపాధి హామీ పథకం ద్వారా గిరి రైతు లకు కావలిసిన అవకాడో, సపోటా, లిచి, డ్రాగన్ పండ్లు వంటి మొక్క లను అందిం చేందుకు గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్య క్రమం లో వైకాపా సీని యర్ నాయకుడు ఎం బాబురావు, సచివాలయం సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.